Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్రైబ్

సంపుటి : 26 | సంచిక : 296 | హైదరాబాద్ | బుధవారం 09 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



# సూడా వెనుక రాజకీయం!

## చైర్మన్‌గా నరేందర్‌రెడ్డి ఖరారు?

- అడ్డుకునే ప్రయత్నాల్లో ఓ మాజీ అనుచరులతో వ్యతిరేక ప్రచారం
- పీసీసీకి తప్పుడు సందేశాలు
- నరేందర్‌రెడ్డికి సీఎంతో మంచి సంబంధాలు?
- ఎవరెన్ని చేసినా ఆయనకు పదవి ఖాయం

కరీంనగర్ జిల్లాలో మంత్రుల తర్వాత ప్రొటోకాల్ ఉన్న శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ నాయకుడు, ఉత్తర తెలంగాణలో విద్యాసంస్థల అధిపతి ఆల్ఫోర్ నరేందర్‌రెడ్డి పేరు దాదాపుగా ఖయమైంది.

(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్)

నేడోరేపో ఆయన పేరును పార్టీ అధిష్ఠానం ప్రకటించే అవకాశం ఉంది. పార్టీలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రకటన ఆలస్యం అయినట్లు సమాచారం. అయితే, దీనినే అవకాశంగా తీసుకున్న కొందరు ఆల్ఫోర్ నరేందర్‌రెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం ప్రారంభించారు. ఆయనకు పదవి రాకుండా అడ్డుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్న ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి పదవి రాకుండా ఆపడం సాధ్యం కాదని తెలిసినా ఆయనపై లేనిపోనివి చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

**సీఎంకు గురి..:** ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేతగా, కాంగ్రెస్ నాయకుడిగా వి. నరేందర్‌రెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డికి మొదటి నుంచి మంచి అభిప్రాయమే ఉంది. గత పట్టభద్రుల ఎన్నికల సమయంలో ఆల్ఫోర్స్

-2వ పేజీలో



# తిట్టింది నా తల్లిని.. నీ తల్లిని కాదు

## హరీశ్‌రావుపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆగ్రహం

- మహిళా ఎమ్మెల్యేల అంశంపై బీఆర్ఎస్ నిరసన
- రెండోరోజూ సభను కుదిపేసిన అసెంబ్లీ వద్ద జరిగిన ఘటన
- ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై సభలో మాటల యుద్ధం
- వెల్‌లోకి దూసుకెళ్లిన బీఆర్ఎస్ సభ్యులు.. సభ వాయిదా

హైదరాబాద్, సెప్టెంబరు 08 (ప్రజాతీర్పు)

రెండోరోజూ శాసనసభ అట్టుడికింది. మంగళవారం జరిగిన సమావేశాల్లో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య, స్పీకర్‌హరీశ్‌రావు మధ్య తీవ్రస్థాయిలో వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఉదయం సభ ప్రారంభం కాగానే సోమవారం అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పోలీసుల మధ్య జరిగిన ఘర్షణ.. మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిపై పోలీసులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ తీవ్ర

-2వ పేజీలో



# అభివృద్ధిని చూడలేని నారాజ్ మామ


## ఫిర్యాదులు చేస్తూ లేనిపోని సమస్యలు సృష్టించడమే ప్రతిపక్షాల పని

- అది ఛాత్రోంకీ గూంజ్ కాదు.. ఝూట్ కీ గూంజ్
- 2014 తర్వాత 50,000 ఆధునిక రైలు బోగీలు నిర్మించాం.
- యూపీఏ హయాంలో 50,000 మరుగుదొడ్లను కూడా నిర్మించలేదు
- 'నమో ఫర్ వికసిత్ భారత్' వేదికగా ప్రధాని మోదీ ఆగ్రహం

వడోదర, సెప్టెంబరు 08

ప్రత్యేక సరుకు రవాణా కారిడార్ విషయంలో విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తున్నా చూడలేక విమర్శకులు నిత్యం అసంతృప్తి చెందుతూ అలిగిన మామ(నారాజ్ ఫుఫా) లాగా ఫిర్యాదులు చేస్తూ, లేనిపోని సమస్యలను సృష్టిస్తారని అన్నారు. అలాగే ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సాగిస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టారు. రాహుల్ నిర్వహిస్తున్న ఛాత్రోంకీ

-2వ పేజీలో






# రెండోరోజూ అదే వే'ఢీ'

## ఢీ అంటే ఢీ అన్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్

- అటు అసెంబ్లీలో, ఇటు బయట పోటాపోటీ వ్యూహాలు
- రాజకీయ ఆధిపత్యం కోసం రెండు పార్టీల ప్రయత్నాలు
- రాష్ట్ర మంత్రులు, అసెంబ్లీ కార్యదర్శితో పలుమార్లు భేటీ అయిన ముఖ్యమంత్రి
- తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై చర్యల విషయంలో మంత్రాంగం.. సస్పెన్షన్ తీర్మానంపై చర్చ
- అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్‌కుమార్, హరీశ్‌రావు మధ్య మాటల యుద్ధం
- స్పీకర్‌కు సీఎం రేవంత్,డిప్యూటీ సీఎం భట్టి పరామర్శ
- కాంగ్రెస్ ఎమ్మెల్యేల కేసీఆర్ నివాసం ముట్టడి కార్యక్రమంతో ఉద్రిక్తత

హైదరాబాద్, సెప్టెంబరు 08 (ప్రజాతీర్పు)

అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల ఢీ అంటే ఢీ రెండోరోజూ కొనసాగింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల మొదటి రోజు సోమవారం బీఆర్ఎస్ నేతలు నల్ల టీ షర్టులు ధరించి రావడం, వారు లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం, 'అనుచిత వ్యాఖ్యల వ్యవహారంతో'పరిస్థితి ఉద్రిక్తంగా మారడం తెలిసిందే. కాగా మంగళవారం కూడా అదే వాతావరణంలో ఉభ య సభలు జరిగాయి. ఈ అంశంపై రాజకీయ ఆధిపత్యం సాధిం చేందుకు రెండు పార్టీలు పోటీలు పడి వ్యూహాలు రచించాయి. ఇక అసెంబ్లీ బయట కూడా ఇదే తీరు కొనసాగించాయి. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీశ్‌రావుల మధ్య మాటల యుద్ధం సాగగా, కాంగ్రెస్ చేపట్టిన ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసం ముట్టడి కార్యక్రమం, కేసీఆర్‌ను ఉద్దేశించి ఆ పార్టీ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలు తాజా ఉద్రిక్తతకు, వివాదానికి దారి తీశాయి. మరోవైపు మహిళా పోలీసులపై బీఆర్ఎస్ సభ్యుల దురుసు

-2వ పేజీలో

# అసలు హరీశ్‌రావుకు మైక్ ఇవ్వొద్దు.. కానీ ఇచ్చా

## క్షమాపణ చెబుతారనుకున్నా.. కానీ పక్కదోవ పట్టించాలని చూశారు

- మొదటిసారి నాకు కోపం వచ్చింది... బాగా మనస్తాపం చెందా
- అందుకే సభలో కూర్చోవాలనిపించలేదు.. ఈ ఘటనపై కేసీఆర్ నాతో మాట్లాడలేదు
- నాపై మాట్లాడిన మాటలతో దళిత సంఘాలు కోపంగా ఉన్నాయి

-2లో



# 11న మోదీ, పుతిన్ భేటీ

## ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్న ఇరువురు నేతలు

### ఈ నెల 12, 13న ఢిల్లీలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 08 (ప్రజాతీర్పు)

బ్రెజిల్, చైనా, ఈజిప్టు, ఇథియోపియా, ఇండియా, ఇండోనేసియా, ఇరాన్, రష్యా, దక్షిణాఫ్రికా దేశాలతో కూడిన 'బ్రిక్స్'శిఖరాగ్ర సదస్సుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈ ఏడాది సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ నెల 12, 13న ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే సమావేశానికి కూటమి దేశాల అధినేతలు హాజరుకాబోతున్నాయి. సదస్సు కంటే ఒక రోజు ముందు ఈ నెల 11న భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధినేత పుతిన్ ప్రత్యేకంగా

-2వ పేజీలో



# సీఎం రేవంత్‌రెడ్డిది క్రిమినల్ మనస్తత్వం

## పోలీసు ఎస్కార్టుతో కేసీఆర్ ఇంటిపైకి కాంగ్రెస్ గూండాలను పంపిన ప్రభుత్వం

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ధ్వజం

బోయిన్‌పల్లి ఠాణా వద్ద భారాస, కాంగ్రెస్ నేతల పరస్పర దాడులతో ఉద్రిక్తత

-2లో

# తాతా మధు, నవీన్‌రెడ్డి సస్పెన్షన్

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మండలిలో తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి డి.శ్రీధర్‌బాబు

- సమావేశాలు ముగిసేవరకు సస్పెండ్ చేస్తున్నట్లు చైర్మన్ ప్రకటన
- అంతకుముందు శాసనసభలోనూ సస్పెన్షన్ తీర్మానం..

-2లో



# రెండోరోజూ అదే వేడి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కేటీఆర్, హరీశ్ భేటీ..ఎమ్మెల్సీల సస్పెన్షన్ నేపథ్యంలో నిరసనల హోరు
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేసీఆర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో రాజుకున్న మరో వివాదం

ప్రవర్తనపై కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యేలు తెలంగాణ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఇక అసెంబ్లీ లాబీల్లోనూ ఇదే అంశం నడిచింది.

### ఎమ్మెల్యేలతో మంతనాలు

ఉదయం అసెంబ్లీకి రాగానే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి స్పీకర్ చాంబర్‌కు వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ప్రభుత్వం పక్షాన అండగా ఉంటామని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి ఓదార్చారు. ఆ తర్వాత రేవంత్‌రెడ్డి తన చాంబర్‌లో రాష్ట్ర మంత్రులతో పలు దఫాలు సమావేశమయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిల విషయంలో అసెంబ్లీ వేదికగా ఏం చేయాలన్న దానిపై అసెంబ్లీ కార్యదర్శి రెండ్ల తిరుపతితో చర్చించారు. ప్రభుత్వం తరఫున ప్రవేశపెట్టే తీర్మానం ఎలా ఉండాలి? భవిష్యత్తులో న్యాయ వివాదాలు రాకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే విషయాలపై మాట్లాడిన సీఎం.. ఇద్దరిపై చర్యలు తీసుకోవాలని శాసనమండలిని కోరుతూ శాసనసభలో మంత్రి దామోదర రాజనర్సింహతో తీర్మానం ప్రతిపాదింపజేసి, ఆమోదింపజేయాలని నిర్ణయించారు. మరోవైపు బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు కూడా పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమై చర్చించారు. కాంగ్రెస్ ముట్టడి కార్యక్రమాన్ని ధీటుగా ఎదుర్కోవాలని, ఎమ్మెల్సీలు మాత్రం సభలోనే ఉండాలని నిర్ణయించారు. తాతా మధు, నవీన్‌రెడ్డిల సస్పెన్షన్ నేపథ్యంలో నిరసనలు, ధర్నాతో బీఆర్ఎస్ నేతలు వాతావరణాన్ని మరింత వేడెక్కించారు.

### 'అనుచిత వ్యాఖ్యలపై'చర్చ..సస్పెన్షన్ తీర్మానం

మంగళవారం మధ్యాహ్నం సభ ప్రారంభమైన తర్వాత ప్యానెల్ స్పీకర్ స్థానంలోకి వచ్చిన కడియం శ్రీహరి సోమవారం నాటి అనుచిత వ్యాఖ్యల వ్యవహారంపై చర్చను ప్రారంభించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రారంభించగా, పలువురు మహిళా ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడారు. ఆ తర్వాత మంత్రి దామోదర రాజనర్సింహ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై చర్యకు విజ్ఞప్తి తీర్మానం ప్రవేశపెట్టారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడిన తర్వాత ఈ తీర్మానాన్ని సభ ఆమోదించి శాసనమండలికి పంపింది. తాతా మధు ఎపిసోడ్‌లో కాంగ్రెస్ పార్టీని ధీటుగా ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ ప్రయత్నించింది. అసెంబ్లీలో మాట్లాడిన హరీశ్‌రావు వీలున్నంత వరకు తమ పార్టీ ఎమ్మెల్సీలకు మద్దతుగా నిలిచే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగానే స్పీకర్ ప్రసాద్‌కుమార్ కొంత ఆవేశానికి లోనయ్యారు. హరీశ్‌రావును ఉద్దేశించి ఆగ్రహంగా వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుల వైఖరి, హరీశ్‌రావు వ్యాఖ్యలకు స్పీకర్ మనస్తాపం చెందారు. ఉదయం సభను కొంతసేపు వాయిదా వేసిన అనంతరం చాలాసేపు ఆయన తన చాంబర్‌లోనే ఉన్నారు. సీఎం, డిప్యూటీ సీఎంలతో పాటు అసెంబ్లీ కార్యదర్శితో మాట్లాడారు. విలేకరులతో ఇష్టాగోష్టిలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఆ తర్వాత సభ లోపలికి వెళ్లిన ఆయన మనస్తాపం కారణంగా కొద్దిసేపు మాత్రమే సభా కార్యకలాపాలు నిర్వహించి, ప్యానల్ స్పీకర్ కడియం శ్రీహరికి సభాధ్యక్షత బాధ్యతను అప్పగించి వెళ్లిపోయారు.

సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుపై..కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యేలు, ఆ పార్టీ నేతలు మంగళవారం రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, మట్టా రాగమయి, పర్ణికారెడ్డి, యశస్వినిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మహిళా నేతలు కల్వ సుజాత, గుండు సుధారాణి, ఇందిరా శోభన్‌లు మహిళా కమిషన్‌ను కలిశారు. మహిళా పోలీసుల పట్ల దురుసుగా వ్యవహరించారని, వారి ముందే అర్ధనగ్న ప్రదర్శన చేశారని, అనుచితంగా వ్యవహరించారంటూ కమిషన్ కార్యదర్శి, సభ్యులకు ఫిర్యాదును అందజేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డిది క్రిమినల్ మనస్తత్వం

కంటోన్మెంట్, సెప్టెంబరు 08 (ప్రజాతీర్పు)

క్రిమినల్ మనస్తత్వం కలిగిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కావడం దురదృష్టకరమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. పార్టీ నాయకులు కౌశిక్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, విజయుడులతో కలిసి మంగళవారం కేటీఆర్ ఎర్రవల్లిలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి వెళ్తుండగా పోలీసులు వారిని హకీంపేట్ వద్ద అరెస్టు చేసి బోయిన్‌పల్లి ఠాణాకు తరలించారు. తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు స్పీకర్‌ను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ నేతలు చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. తాను స్పీకర్‌ను ఉద్దేశించి ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, ఒకవేళ స్పీకర్ బాధపడి ఉంటే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటానని ఎమ్మెల్సీ తాతా మధు ఇప్పటికే మీడియాకు స్పష్టం చేశారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై దాడి అత్యంత హేయమైన చర్య. కేసీఆర్ ఇంటిపైకి ప్రభుత్వం పోలీసు ఎస్కార్టుతో కాంగ్రెస్ గూండాలను పంపింది. కేసీఆర్ మరణాన్ని కోరుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వ్యాఖ్యలు చేయడం దారుణం. రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలు పోరాడినందుకా..? రైతుబంధు ద్వారా 70 లక్షల మంది రైతులకు అండగా నిలిచినందుకా..? కేసీఆర్ ఎందుకు మరణించాలో చెప్పాలి.

వంద రోజుల్లో 420 హామీలను నెరవేరుస్తామని ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు వెయ్యి రోజులైనా వాటిని నెరవేర్చలేక పోయినందుకు నిరసన తెలుపుతున్న మాపై ఇలాంటి దాడులు చేయడం ఏమిటి? ఎమ్మెల్సీలను అరెస్టు చేయడం, బహిష్కరించడం ద్వారా వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఎమ్మెల్సీలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు అభ్యంతరకరం.

### సాగర్ ఆయకట్టుకు నీటి షెడ్యూల్ ప్రకటించాలి

తెలంగాణ నీటిని ఆంధ్రాకు తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీటి షెడ్యూల్ ప్రకటించాలి. కేసీఆర్ హయాంలో 510 అడుగుల నీటిమట్టం వద్ద కూడా సాగర్ నుంచి నీటిని అందించారు. ఇప్పుడు నీటిమట్టం 530 అడుగులున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని ఎందుకు విడుదల చేయడంలేదు? నిషేధిత జాబితాలో కోటి ఎకరాల భూములు, విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలపై అసెంబ్లీలో చర్చించాలి. బోయిన్‌పల్లి ఠాణాలో ఉన్న మాపై కాంగ్రెస్ గూండాలతో దాడి చేయించే ప్రయత్నం చేశారు" అని కేటీఆర్ అన్నారు.

ఎర్రవల్లికి వెళ్తున్న కేటీఆర్, భారాస నేతలను బోయిన్‌పల్లి ఠాణాకు తీసుకువస్తున్నారని తెలుసుకున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ సభ్యులు పాండుయాదవ్, అనిత, నళినీకిరణ్, మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తదితరులు పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు. కేటీఆర్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు టి.పద్మారావుగౌడ్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్ కూడా ఠాణాకు వచ్చి కేటీఆర్‌కు సంఘీభావం తెలిపారు. కేటీఆర్.. ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి స్టేషన్‌లో భోజనం చేసిన కొద్దిసేపటికే.. కాంగ్రెస్ పార్టీ నేతలు కేటీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులతో పోలీస్‌స్టేషన్ వైపు దూసుకొచ్చారు. అప్పటికే అక్కడ గుమిగూడిన భారాస నాయకులు, కార్యకర్తలు సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇరు పార్టీల నేతలను నిలువరించేందుకు పోలీసులు యత్నించినా ఫలితంలేకపోయింది. పరస్పరం కుర్చీలు, రాళ్లతో దాడులు చేసుకున్నారు. ఒక్కసారిగా యుద్ధ వాతావరణం నెలకొంది. పోలీసులు రెండు పార్టీల నేతలను చెదరగొట్టారు. ఈ క్రమంలోనే భారాస నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ నేతలపై దాడి చేశారు. ఈ ఘటనలో కాంగ్రెస్ పార్టీ నేతలు మారుతీగౌడ్, ఫరానా, ఆదిల్, రాజు తదితరులకు గాయాలయ్యాయి. పోలీసులు కాంగ్రెస్ పార్టీ నేతలను ఓ పక్కకు తీసుకెళ్తుండగా భారాస నేతలు ఠాణా ఎదురుగా ఉన్న ఎన్‌హెచ్-44పై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు విడుదల చేసిన అనంతరం కేటీఆర్, ఇతర ప్రజాప్రతినిధులు అక్కడి నుంచి అసెంబ్లీకి వెళ్లడంతో పరిస్థితులు సద్దుమణిగాయి.

# అభివృద్ధిని చూడలేని నారాజ్ మామ

(మొదటి పేజీ తరువాయి)

గూంజ్(విద్యార్థుల ప్రతిధ్వని) సభలను ఝూట్ కీ గూంజ్(అబద్ధాల ప్రతిధ్వని)గా కొట్టిపారేశారు. మోదీ మంగళవారం గుజరాత్‌లో పర్యటించారు. వడోదరలో 'నమో ఫర్ వికసిత్ భారత్'కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.35,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. నవీ ముంబై, ఉత్తరప్రదేశ్‌లోని దాద్రీని అనుసంధానించే వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌లోని మూడు కీలక సెక్షన్లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా పూర్తి కావడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ప్రభుత్వం వేగంగా పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. గతంలో యూపీఏ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు నత్తనడకలా సాగేవని ఆక్షేపించారు. మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే..

"తప్పులు వెతకడమే ప్రతిపక్షాల పనిగా మారింది. కొత్తగా ప్రారంభించిన ఫ్రైట్ కారిడార్ వంటి ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లోనూ ఎల్లప్పుడూ తప్పులు వెతుకుతారు. ముంబై ఓడరేవు నుంచి వడోదరకు ఇటీవల డబుల్‌స్టాక్ కంటైనర్ సరుకు రవాణా రైలును నడిపించాం. దీనివల్ల ఒకే ప్రయాణంలో 250కి పైగా ట్రక్కులకు సమానమైన సరుకును ఆ రెండు నగరాల మధ్య రవాణా చేయగలిగాం.

ఇప్పుడు నారాజ్ ఫుఫాజీ (అలిగిన మామగారు) నోటికి పని చెబుతారు. డబుల్‌స్టాక్ కంటైనర్ రైళ్లు వస్తే ట్రక్ డ్రైవర్ల పరిస్థితి ఏంటి? ట్రక్కులు ఎక్కడికి వెళ్తాయి? ప్రజలు కొనుగోలు చేసిన ట్రక్కుల మాటేంటి? అని ప్రశ్నిస్తారు. విమర్శలు చేయడానికి ఫుఫాజీకి ఇప్పుడు కొత్త విషయం దొరికింది. రవాణా కారిడార్‌పైనా వారికి సందేహాలు వస్తాయి. దేశ పురోగతికి వ్యతిరేకంగా విమర్శలు చేయడానికి ప్రతిపక్ష పార్టీలు ఎంతవరకైనా వెళ్తాయి. ప్రభుత్వాన్ని తప్పు పట్టడానికి వారికి ఏదో ఒక సాకు కావాలి.

కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్‌తో పోలిస్తే ఎన్డీయే పదేళ్ల పాలనలో ఆధునీకరణ వేగంగా జరిగింది. 2014 తర్వాత 50,000 ఆధునిక రైలు బోగీలను నిర్మించాం. గత ప్రభుత్వం పదేళ్లలో కనీసం 50,000 మరుగుదొడ్లను కూడా నిర్మించలేకపోయింది. రాజకీయ ప్రసంగాల కంటే వాస్తవికతకే యువత ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రతిపక్షాలు విసిరే వలకు చిక్కొద్దు. రాజకీయ తప్పుదారి పట్టించే చర్యలకు గురికావొద్దు. అబద్ధాలతో అడుగడుగునా తప్పుదోవ పట్టించేవారు కనిపిస్తారు. అందుకే అప్రమత్తంగా ఉండాలి. నేటి యువత సత్యం వైపే నిలబడుతుంది. సౌర, పవన, జల, అణు శక్తి వంటి రంగాల్లో ప్రభుత్వం ఎంతటి చిత్తశుద్ధితో పనిచేస్తోందో యువతకు తెలుసు" అని మోదీ అన్నారు. "దేశంలో లక్షలాది మంది యువత పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ప్రతి ఏటా మన కుటుంబాల ఆదాయంలో చాలాభాగం కోచింగ్‌ల కోసమే ఖర్చవుతోంది. అందుకే పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచితంగా ఆన్‌లైన్ కోచింగ్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రభుత్వమే స్వయంగా పర్యవేక్షిస్తోంది. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే మా లక్ష్యం" అని మోదీ స్పష్టం చేశారు. దక్షిణ గుజరాత్‌లోని నవసారి పట్టణంలో బీజేపీ నూతన కార్యాలయం 'నమో కమలం'ను ప్రధాని మోదీ ప్రారంభించారు.

# అసలు హరీశ్‌రావుకు మైక్ ఇవ్వొద్దు.. కానీ ఇచ్చా

- కేటీఆర్, హరీశ్‌రావు, నవీన్‌లు కొట్లాడింది.. మధు తిట్టింది స్పష్టంగా కనపడుతోంది
- మేమేమీ కొత్త నిబంధనలు తేవడం లేదు.. కేసీఆర్ పెట్టిన రూల్సే అమలు చేస్తున్నాం
- అదానీ పేరున్న టీషర్ట్ రాహుల్ వేసుకెళ్లలేదు.. ప్లకార్డు తీసుకెళ్తే స్పీకర్ ఒప్పుకోలేదు
- తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

హైదరాబాద్, సెప్టెంబరు 08 (ప్రజాతీర్పు)

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మొదటిసారి మీడియా ముందుకొచ్చారు. రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం తన చాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వాస్తవానికి మంగళవారం సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్‌కు చెందిన హరీశ్‌రావుకు మైక్ ఇవ్వకూడదని, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యయుతంగా అధికార బాధ్యతలు నిర్వర్తిస్తుంది కాబట్టి మైక్ ఇచ్చానని చెప్పారు. అయితే, సోమవారం అసెంబ్లీ గేటు బయట జరిగింది అనుకోకుండా అయితే, హరీశ్‌రావు సభలో మాట్లాడింది మాత్రం తనను మనస్తాపానికి గురిచేసిందన్నారు. జరిగిన దానికి ప్రజాస్వామ్య పద్ధతిలో క్షమాపణలు చెబుతారేమో అనుకున్నానని, కానీ హరీశ్‌రావు అందుకు విరుద్ధంగా పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. అందుకే మొదటిసారి కోపానికి వచ్చానని, మనస్తాపం చెందానని, సభలో కూర్చోవాలని అనిపించలేదని, మంగళవారం ఒక్కరోజు ప్యానెల్ స్పీకర్‌తో సభను నడిపించాలని నిర్ణయించినట్టు చెప్పారు. పదేళ్లు మంత్రిగా హరీశ్‌రావు ఉన్నాడని, ఆయన కూడా ఇలా మాట్లాడడం బాధ కలిగించిందన్నారు. 1987 నుంచి రాజకీయాల్లో ఉన్నా, ఇలాంటి ఘటనను ఎప్పుడూ చూడలేదని వ్యాఖ్యానించారు. తనసుద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడిన మాటలకు రాష్ట్రమంతా ఊగిపోతోందని, దళిత సంఘాలు కోపంగా ఉన్నాయని చెప్పారు. తాతా మధు మాట్లాడిన ప్రదేశం అసెంబ్లీ పరిధిలోనే ఉంటుందని, ఆ విషయం బీఆర్ఎస్ వారికి తెలియదనుకుంటా అని వ్యాఖ్యానించారు. తాము కేసీఆర్‌లాగా చేయాలనుకుంటే అప్పట్లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్‌లను చేసినట్టు తాతా మధు, కౌశిక్‌రెడ్డిలను కూడా సభ నుంచి బయటకు పంపించేవారమన్నారు.

### అక్కడ కనపడుతోంది

అసెంబ్లీ గేటు బయట బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల అనుచిత ప్రవర్తనకు సంబంధించి విచారణకు ఆదేశించామని, నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పష్టం చేశారు. అయితే, అసెంబ్లీ గేటు బయట కేటీఆర్, హరీశ్‌రావు, నవీన్‌రెడ్డిలు పోలీసులు కొట్లాడింది, తాతా మధు మాట్లాడింది ప్రత్యక్షంగా కనపడుతోందని చెప్పారు. కానీ, మహిళా ఎమ్మెల్యేల విషయంలో ఎప్పుడు ఏం జరిగిందో అర్థం కావడం లేదని, అందుకే విచారణ చేయమని చెప్పానన్నారు. బీఆర్ఎస్ సభ్యులు పైనుంచి కింది వరకు నల్ల దుస్తులు వేసుకొని వచ్చినా అభ్యంతరం లేదని, కానీ ఆ దుస్తులపై ఉన్న రాతలు అసెంబ్లీ నిబంధనలకు విరుద్ధమన్నారు. అయితే, 2014కు ముందు కాంగ్రెస్ హయాంలో ఉన్న నిబంధనలను తొలగించి తెలంగాణ ఏర్పాటయ్యాక కేసీఆర్ కొత్తగా అసెంబ్లీ రూల్స్ తెచ్చాడని, ఆ నిబంధనలనే తాము అమలు చేస్తున్నామని, ఆ నిబం ధనల ప్రకారమే చెబుతున్నామన్నారు. రాహుల్‌గాంధీ నల్లటీ షర్టుపై ఆదానీ అని రాసుకొని వెళ్లలేదని, కేవలం నల్ల టీషర్టు వేసుకొని మాత్రమే పార్లమెంటులోకి వెళ్లారని చెప్పారు.

### ప్రభుత్వమే అడిగింది

తాజా పరిణామాలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్షమాపణలు చెప్పాలని సభలో ప్రభుత్వమే డిమాండ్ చేసిందని స్పీకర్ చెప్పారు. ఈ ఘటన నేపథ్యంలో తనకు కేసీఆర్ ఫోన్ చేయలేదన్నారు. సభ ప్రారంభానికి ముందు తానే కేసీఆర్‌కు ఫోన్ చేశానని, సభకు రావాలని అడిగానని చెప్పారు. ఆరోగ్యం సహకరిస్తే వస్తానని కేసీఆర్ తనతో చెప్పారన్నారు. తాను ప్రతిసారి అసెంబ్లీ సమావేశాలకు ముందు ప్రతిపక్ష నేతలకు ఫోన్ చేసి సభకు రావాలని కోరుతానని వెల్లడించారు. తాతా మధు, నవీన్‌రెడ్డిలు అసెంబ్లీలో సభ్యులు కానప్పటికీ చర్యలు తీసుకునే అధికారం తనకు ఉందని, కానీ అలా చేయడం లేదని, చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో తీర్మానం చేసి మండలి చైర్మన్‌కు పంపుతామని స్పీకర్ ప్రసాద్‌కుమార్ చెప్పారు.

# తిట్టింది నా తల్లిని.. నీ తల్లిని కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేయడం.. అదే సమయంలో సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చేసిన అనుచిత వ్యాఖ్యల వివాదం సభను కుదిపేసింది.సభలో సభ్యులను ఉద్దేశించి అంతగా మాట్లాడని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ తీవ్ర భావోద్వేగానికి గురై హరీశ్‌రావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే బీఆర్ఎస్ సభ్యులు నల్లబ్యాడ్జీలతో నిరసనకు దిగారు. హరీశ్‌రావు లేచి సోమవారం జరిగిన ఘటనను ప్రస్తావించారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై పోలీసులు దాడి చేశారని ఆరోపించారు. 'మహిళా ఎమ్మెల్యేలపై దాడి జరిగింది. వారిపై కేసులు పెట్టారు. మరి వారిపై దాడి చేసిన పోలీసులపై ఏం చర్యలు తీసుకున్నారు? ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి'అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

హరీశ్ మాటలపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ వెంటనే స్పందించారు. మహిళా సభ్యుల పట్ల తనకు పూర్తి గౌరవం ఉందని స్పష్టం చేశారు. జరిగిన ఘటనపై ఇప్పటికే పోలీసుల నుంచి నివేదిక కోరినట్టు చెప్పారు. నివేదిక వచ్చిన తర్వాత తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటానన్నారు. స్పీకర్ సమాధానంతో సంతృప్తి చెందని బీఆర్ఎస్ సభ్యులు నిరసన కొనసాగించారు. ఈ క్రమంలో స్పీకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీ బెదిరింపులకు నేను భయపడను. మీరు చేస్తున్నది తప్పు'అంటూ ప్రతిపక్ష సభ్యులను హెచ్చరించారు. అంతలోనే అసెంబ్లీ బయట తనపై, తన తల్లిపై చేసిన వ్యాఖ్యల అంశాన్ని స్పీకర్ ప్రస్తావించారు. 'మీరెందుకు ఆవేశపడుతున్నారు హరీశ్ ? నా సంగతేంటో చెప్పు? మీ తల్లిని ఎవరూ తిట్టలేదు. నా తల్లిని తిట్టారు. మీరు ఆవేశపడాల్సిన అవసరం లేదు. ఆవేశపడాల్సింది నేను. బీఆర్ఎస్ నాయకులు మీ తల్లి గురించి మాట్లాడలేదు.. నా తల్లి గురించి మాట్లాడారు. దీనిపై ఏం చేద్దామో ముందు చెప్పండి'అని స్పీకర్ తీవ్ర భావోద్వేగానికి గురవడంతో సభలో కొద్దిసేపు నిశ్శబ్ద వాతావరణం నెలకొంది.

# తాతా మధు, నవీన్‌రెడ్డి సస్పెన్షన్

హైదరాబాద్, సెప్టెంబరు 08 (ప్రజాతీర్పు)

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, నవీన్‌కుమార్ రెడ్డిలను సస్పెండ్ చేయాలన్న సభ్యుల డిమాండ్‌ను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆమోదించారు. వర్షాకాల సమావేశాలు ముగిసేవరకు ఇద్దర్నీ సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. మంగళవారం ఉదయం విరామం తర్వాత సాయంత్రం 6 గంటలకు శాసనమండలి తిరిగి ప్రారంభమైంది. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇద్దరు సభ్యులు మండలికి వచ్చారని, చట్టసభలో కీలక వ్యక్తిని ఉద్దేశించి వారు తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సభ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేయాలని కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై ఎలాంటి చర్చకు అవకాశం ఇవ్వకుండానే మండలి నిబంధనల మేరకు తాతా మధు, నవీన్‌రెడ్డిలను సస్పెండ్ చేస్తున్నట్టు చైర్మన్ ప్రకటించారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి నివేదిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఉదయం ఇద్దరు ఎమ్మెల్సీల సస్పెన్షన్‌కు మండలి చైర్మన్‌ను కోరుతూ శాసనసభలో తీర్మానం చేసే వరకు మండలి సమావేశాన్ని వాయిదా వేశారు. అసెంబ్లీ నుంచి ఆ మేరకు తీర్మానం అందిన తర్వాత మండలి తిరిగి ప్రారంభమైంది. ఆ తర్వాత నిమిషాల వ్యవధిలోనే వారి సస్పెన్షన్ ప్రకటన చేసిన చైర్మన్ సభను బుధవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేశారు. కాగా తాతా మధుసూదన్, నవీన్‌కుమార్ రెడ్డిపై సభా హక్కులు, సభా విధానాలు, క్రమశిక్షణ నిబంధనలకు అనుగుణంగా మండలి చైర్మన్ చర్యలు తీసుకోవాలని కోరుతూ శాసనసభ తీర్మానించింది. సోమవారం శాసన సభాపతిని ఉద్దేశించి వారు అత్యంత అవమానకరంగా, కించపరిచేలా దూషించారంటూ ఆ వ్యాఖ్యలను సభ తీవ్రంగా ఖండించింది. 'ఇటువంటి ప్రవర్తన శాసనమండలి సభ్యుని హోదాకు ఏమాత్రం తగదు. శాసన సభాపతి గౌరవం, అధికారం రాజ్యాంగబద్ధ హోదాకు ఇది తీవ్ర భంగం కలిగించింది. రాష్ట్ర శాసనసభ గౌరవం, సభా హక్కులు, సంస్థాగత సమగ్రతకు విఘాతం కలిగించే చర్యగా దీనిని సభ పరిగణిస్తోంది. తమ పార్టీ సభ్యుల అనుచిత ప్రవర్తనకు ప్రతిపక్ష నేత కె.చంద్రశేఖర్ రావు బాధ్యత వహించి, సభ హుందాతనం, సభా మర్యాదలను పరిరక్షించేందుకు, శాసన సభాపతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఈ సభ తీర్మానిస్తోంది. ఈ తీర్మానాన్ని శాసనమండలి చైర్మన్‌కు పంపించాలి..'అని శాసనసభ తీర్మానించింది. ఆ సమయంలో బీఆర్ఎస్ సభ్యులెవరూ సభలో లేరు. భూముల నిషేధిత జాబితా (22ఏ) అంశంపై చర్చకు పట్టుబట్టుతూ బీజేపీ సభ్యులూ అప్పటికే వాకౌట్ చేశారు.

# 11న మోదీ, పుతిన్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

భేటీ కాబోతున్నారు. ఈ విషయాన్ని రష్యా అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మంగళవారం నిర్ధారించారు. ఆయన భారత జర్నలిస్టులతో ఆన్‌లైన్‌లో సంభాషించారు. ఢిల్లీలో ప్రధాని మోదీతో అధ్యక్షుడు పుతిన్ ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారని తెలిపారు. ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై వారు దృష్టి పెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇరువురు నేతల మధ్య అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఉద్ఘాటించారు. అత్యంత సున్నితమైన అంశాలపై బహిరంగంగా, నిర్మాణాత్మకంగా చర్చించేలా మోదీ, పుతిన్ ఆచరణాత్మక దృక్పథం, చిత్తశుద్ధి కలిగి ఉన్నారని పెస్కోవ్ వివరించారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో సరిహద్దుల వద్ద నెలకొన్న పరిస్థితులను మోదీకి వివరించడానికి పుతిన్‌కు ఇది మరో అవకాశం కానుందని అభిప్రాయపడ్డారు. రష్యా మార్కెట్‌లో విస్తరణ చర్యలు చేపట్టడానికి, రష్యా ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు పెట్టడానికి భారతీయ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. ఆయా కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నట్లు తెలియజేశారు. ఉక్రెయిన్‌రష్యా ఘర్షణను ముగించడానికి భారత్ చేసే ఎలాంటి శాంతి ప్రయత్నాలనైనా తాము స్వాగతిస్తామని స్పష్టంచేశారు. చర్చలు, దౌత్యం ద్వారా పరిష్కారం సాధించాలన్న భారత్ వైఖరికి రష్యా వ్యూహం చాలా దగ్గరగా ఉందని వ్యాఖ్యానించారు.

# సూడా వెనుక రాజకీయం!

(మొదటి పేజీ తరువాయి)

నరేందర్‌రెడ్డి కొద్దిపాటి ఓట్ల తేడాతో పరాజయం పాలైనప్పటికీ.. అంతకు ముందు ఆయన విజయం కోసం సీఎం రేవంత్‌రెడ్డి నేరుగా రంగంలోకి దిగి ప్రచారం చేశారు. నాటి ఓటమి తర్వాత ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి ఏదైనా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి వస్తుందని అంతా భావించారు. కానీ, సామాజిక సమీకరణల నేపథ్యంలో ఆయనకు పదవి దక్కలేదు. ఇదే క్రమంలో శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సీటు ఖాళీ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి పేరును సీఎం రేవంత్‌రెడ్డి ఖరారు చేసినట్లు సమాచారం. అభివృద్ధిని ఆకాంక్షించే ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి ఈ పదవికి సూటబుల్ అని, పార్టీని నమ్ముకున్న నాయకుడికి న్యాయం చేసినట్లు అవుతుందని సీఎం భావిస్తున్నట్లు సమాచారం.

### విచ్చుకున్న కుట్ర కత్తులు

సూడా చైర్మన్‌గా ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి పేరు దాదాపు ఖారారైన నేపథ్యంలో మాజీ చైర్మన్‌గా పని చేసిన కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కుట్రలకు తెరలేపారు. ఎలాగైనా ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి పదవి రాకుండా చేయాలనే సంకల్పంతో పీసీసీ వైపు నుంచి నరుక్కురావాలని చూస్తున్నారు. ఇందుకోసం తన అనుచరులతో పీసీసీకి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి వ్యతిరేకంగా మేసేజ్‌లు పెట్టిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఆయనకు పదవి వస్తే నికార్సయిన నాయకుడిగా అభివృద్ధి చేస్తారని, ఆయనకు పదవి రాకుండా అడ్డుకుంటే తన దారి క్లియర్ అవుతుందన్న భావనతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు కిందిస్థాయి కార్యకర్తలు భావిస్తున్నారు. అయితే, ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి గురించి పూర్తిస్థాయిలో తెలిసిన పీసీసీ, పార్టీ అధిష్ఠానం ఈ మేసేజ్‌లను పెద్దగా పట్టించుకోవడం లేదని సమాచారం. త్వరలోనే సూడా చైర్మన్‌గా ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి పేరు ప్రకటించడం ఖాయమని తెలుస్తోంది.



## ప్రజల ఇబ్బందుల దృష్ట్యా బస్సులు నడపాలని ప్రయాణికులు వేడుకలు

- వెంటనే బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని విన్నపం...
- డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన బీరోలు సర్పంచ్ జి.దేవబిక్షం...

**కురవి సెప్టెంబర్ 08 (ప్రజా తీర్పు విలేఖరి)**

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సోలిపురం,దమ్మాయిగూడెం పరిసర గ్రామాల ప్రజలు రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్న వేళ ఖమ్మం నుండి స్వగ్రామాలకు చేరుకోవడంలో,అలాగే ఉదయం ఖమ్మం వెళ్లడం ఎంతో అవసరం ఉంది.సరైన బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు మరియు అత్యవసర పనుల నిమిత్తం ప్రయాణించే ప్రజలు రవాణా సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు ఖమ్మం నుండి దమ్మాయిగూడెం,సోలిపురం మీదుగా రాత్రి బస్సు సర్వీసును నడిపించి, సోలిపురం లో నైట్ హాల్ట్ ఏర్పాటు చేయాలని,మరుసటి రోజు ఉదయం 5:45 గంటలకు సోలిపురం నుండి బయలుదేరి దమ్మాయిగూడెం మీదుగా ఖమ్మం వెళ్లే విధంగా బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం నాడు బీరోలు సర్పంచ్ గుమ్మడి దేవబిక్షం, గుమ్మడి శ్యామ్,గ్రామ పెద్దలు కలిసి టీజీఎస్ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు.అదేవిధంగా ఈ బస్సు సర్వీసు అవసరాన్ని దయాకర్ రెడ్డి ద్వారా డిపో మేనేజర్ కి కూడా తెలియజేయడం జరిగింది.ప్రజల రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ బస్సు సర్వీసును త్వరితగతిన ప్రారంభించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## చిన్నారుల వైద్య సేవలకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 8:**

గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ . ఆర్థిక స్థోమత లేక చికిత్స చేయించుకోలేని పేద కుటుంబాలకు ప్రభుత్వ సహకారంతో గుండె శస్త్రచికిత్సలు అందుబాటులోకి వస్తున్నాయి అన్నారు. ఈ నేపథ్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన కొనాపూర్ కి చెందిన పంగ విజయ్ కూతురుకు గుండె శస్త్రచికిత్సలు అవసరమవడంతో, వారికి ఆర్థిక భారం లేకుండా చికిత్స అందించేందుకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రభుత్వ సహకారంతో సీఎం సహాయ నిధి ద్వారా ఎల్ ఓ సి అందజేశారు. తాళ్ళ ధర్మారం గ్రామానికి చెందిన గంగాదరీ సుమన్ కొడుకు గుండె శస్త్ర చికిత్స ఉండగా వారినీ పరామర్శించారు. చిన్నారుల కుటుంబాలకు వైద్య ఖర్చుల విషయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) లో చిన్నారుల గుండె శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ప్రత్యేక వైద్య బృందం ఏర్పాటైంది. లండన్‌కు చెందిన పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డా. రమణ రావు ధన్నాపూనేని,ఆర్మీ ఫోర్స్ వైద్యులు డా.నిఖిల్,డైరెక్టర్ నిమ్స్ డా.రాహుల్ దేవరాజ్,డా.ప్రవీణ్ గార్ల సహకారంతో ఈ ప్రత్యేక శస్త్రచికిత్స కార్యక్రమం వారం పాటు కొనసాగుతోంది అని దాదాపు 25మంది చిన్నారులకు గుండె శస్త్ర చికిత్సలు వైద్య బృందం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.. చిన్న వయసులోనే గుండె సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడంతో పాటు, అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే తెలిపారు.

## పీసీపీఎన్‌డీటీ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్

**(వనోద్, ప్రజా తీర్పు మేడ్చల్ జిల్లా ?పోచారం) సెప్టెంబర్ 8**



గర్భస్థ భ్రూణ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ ఆడ శిశువులపై వివక్ష, దోపిడీకి పాల్పడే కేంద్రాలపై ఉపేక్షించేది లేదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (ఢవీఎూ) డాక్టర్ కె. ఆనంద్ స్పష్టం చేశారు. చట్ట నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటి వారిపైనైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర స్థాయి పీసీపీఎన్‌డీటీ టాస్క్‌ఫోర్స్ అధికారులు నిర్వహించిన ముందస్తు తనిఖీలలో వెలుగుచూసిన ఉల్లంఘనల ఆధారంగా, మంగళవారం జోడిమెట్ల ఎక్స్ రోడ్ (పోచారం) పరిధిలోని 'అన్ష్ ఆసుపత్రి'ని డీఎంహెచ్ఓ డాక్టర్ కె. ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పీసీపీఎన్‌డీటీకి సంబంధించిన చట్టబద్ధమైన రికార్డులు, నెలవారీ నివేదికలు, సీ-ఫారమ్‌ల నిర్వహణను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రధానాంశాలు: సహించేది లేదు: గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం తీవ్రమైన నేరమని, ఇది ఆడ శిశువుల భ్రూణహత్యలకు దారితీస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాపారీకరణపై వేటు: వైద్య సేవలను ఆసరాగా చేసుకుని మహిళలను, ప్రజలను దోపిడీ చేసే ఆసుపత్రుల లైసెన్సులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. నిరంతర తనిఖీలు: జిల్లాలోని ప్రతి స్కానింగ్ సెంటర్, ఆసుపత్రి తప్పనిసరిగా ప్రోటోకాల్స్ పాటించాలని, నిబంధనల అమలుపై టాస్క్‌ఫోర్స్ బృందాలతో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సీఐఏ/పీసీపీఎన్‌డీటీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గీతా ప్రసాద్, డిప్యూటీ డెమో వసంత రెడ్డి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడలో భక్తజన సంద్రం

- బద్ది పోచమ్మకు ఘనంగా బోనాలు. 1.18 లక్షల మంది భీమేశ్వరుడి దర్శనం

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) సెప్టెంబర్ 08**




రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. ఉదయం నుంచి రాత్రి 10:30 గంటల వరకు దాదాపు 1,18,776 మంది భక్తులు శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అదేవిధంగా అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ సన్నిధి మహిళా భక్తులతో కిటకిటలాడుతోంది. నిన్న ఉదయం ప్రారంభమైన రద్దీ అర్ధరాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగగా, తిరిగి ఈరోజు తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహిళా భక్తులు అమ్మవారికి పెద్ద ఎత్తున బోనాలు, ఒడిబియ్యం, చీర-సారె, బెల్లం, సాక, పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. నిన్నటి నుంచి నేటి రాత్రి ఆలయం ముగిసే సమయానికి బద్ది పోచమ్మను లక్ష మందికి పైగా దర్శించుకుంటారని అధికారులు అంచనా వేశారు. అధికారుల నిరంతర పర్యవేక్షణ పటిష్ట బందోబస్తు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ ప్రతాప్ నవీన్ కుమార్ క్షేత్రస్థాయిలో ఉంటూ ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. క్యూలైన్లు, బోనాల సమర్పణ ప్రాంగణాలు, పట్నాలు, నైవేద్యాల సేకరణ కేంద్రాల వద్ద తోపులాటలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రవేశ, నిష్క్రమణ ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాల వద్ద భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరిస్తున్నారు. రద్దీ తీవ్రత దృష్ట్యా ఆలయ ఉద్యోగులకు ప్రత్యేక డ్యూటీలు కేటాయించారు. ఈ ఏర్పాట్లలో డిప్యూటీ ఈవో వెంట ఏఈవో మహేష్, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ఎస్పీఎఫ్, హోంగార్డులు, స్థానిక పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## ఎస్ఐఆర్‌లో గుర్తించిన ఓటర్లకు నోటీసులు

- ప్రతి ఓటరుకు వ్యక్తిగత విచారణ నిర్వహించాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

**(ఇమ్రాన్ జోహ్రా, ప్రజా తీర్పు, కరీంనగర్) సెప్టెంబర్ 8**



కరీంనగర్, ఎస్ఐఆర్ (గా×=) ప్రక్రియలో అనామరస్, నో మ్యాపింగ్ కేటగిరీల్లో గుర్తించిన ప్రతి ఓటరుకు నోటీసులు జారీ చేసి, వ్యక్తిగతంగా విచారణ నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు నోటీసులు అందించడం, విచారణ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించడంపై అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతతను పాటిస్తూ ఓటర్ల హక్కులను పరిరక్షించాలని సీఈఓ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రాతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా టూరిజం నోడల్ అధికారిణిగా అనూష

### ఉత్తర్వులు విడుదల చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 08**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టూరిజం నోడల్ అధికారిణిగా జిల్లా పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న గ్రూప్ - 1 అధికారిణి అనూషకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఉత్తర్వులు విడుదల చేసారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ నిర్వహించిన సమావేశంలో పర్యాటక రంగం అభివృద్ధి చేయాలనే సంకల్పంతో భద్రాద్రి జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం అనుష ను నియమించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి, ప్రణాళికలు రూపొందించి, వాటి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందిస్తూ పర్యాటక అభివృద్ధికి నోడల్ అధికారి పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.



## జమ్మికుంటలో దొంగల హల్‌చల్.. నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం

### కాపర్ వైర్ల చోరీతో రైతులకు విద్యుత్ కష్టాలు

**(ఇమ్రాన్ జోహ్రా, ప్రజా తీర్పు, జమ్మికుంట) సెప్టెంబర్ 8**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం గంద్రపల్లి గ్రామంలో గుర్తుతెలియని దుండగులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లపై దాడి చేసి కాపర్ వైర్లను అపహరించిన ఘటన కలకలం రేపింది. గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలాల వద్ద ఏర్పాటు చేసిన నాలుగు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి, వాటిలోని విలువైన కాపర్ వైర్లను దొంగిలించినట్లు సమాచారం. ఈ ఘటనతో వ్యవసాయ పొలాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో పంటలకు నీరందించడంలో సమస్యలు తలెత్తుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో భద్రతా లోపాన్ని ఆసరాగా చేసుకుని దొంగలు ఈ చోరీకి పాల్పడి ఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయడంతో పాటు, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

## విద్యుత్ శాఖకు కొత్త నాయకత్వం

### కరీంనగర్ ఆపరేషన్ ఎస్ఈగా ఏ. విజయేందర్ రెడ్డి

**(ఇమ్రాన్ జోహ్రా, ప్రజా తీర్పు, కరీంనగర్) సెప్టెంబర్ 8**



హన్మకొండ డీఈ (జశీఅడవీ=ు)గా పనిచేస్తున్న ఏ. విజయేందర్ రెడ్డి పదోన్నతి పొంది లిసూపరింటెండింగ్ ఇంజనీర్ (ాజు)లిగా నియమితులయ్యారు. ఆయనను కరీంనగర్ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈగా ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. ఏ. విజయేందర్ రెడ్డి గారు మంగళవారం సాయంత్రం సుమారు 7 గంటలకు కరీంనగర్ ఆపరేషన్ ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించనున్నారు. విద్యుత్ శాఖలో అనుభవం కలిగిన ఆయన నేతృత్వంలో కరీంనగర్ ఆపరేషన్ సర్కిల్ పరిధిలో విద్యుత్ సరఫరా మెరుగుదల, వినియోగదారుల సమస్యల పరిష్కారం, సేవల నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తారని అధికారులు, సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పల్లె ముంగిట్లో పట్టణస్థాయి వైద్య సేవలు

- అధునాతన పరికరాలతో వైద్యం అశ్విని ఆసుపత్రికి సొంతం
- గుండె, కిడ్నీ వ్యాధులపై జర్నలిస్టులకు అవగాహన
- బుగ్గ కృష్ణమూర్తి శర్మ

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 8 (ప్రజాతీర్పు)**



పల్లె ముంగిట్లోకి పట్టణ స్థాయి వైద్య సేవలు ఎల్లారెడ్డిపేట లోని అశ్విని ఆసుపత్రిలో అందుబాటులోకి రావడంతో ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులకు గుండె కిడ్నీ సంబంధిత వ్యాధులపైమంళవారం అవగాహన కల్పించారు. ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ జి. సత్యనారాయణ స్వామి, డాక్టర్ అభినయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండె వైద్య నిపుణులు డాక్టర్ పరమేశ్వర్ రెడ్డి గుండె సంబంధిత వ్యాధులకు అందించే చికిత్స విధానాలను వివరించారు. యాంజియోగ్రామ్, అత్యవసరమైన పరిస్థితుల్లో స్టెంట్ అమర్చే విధానం, నూతన అత్యాధునిక పరికరాల ద్వారా చేసే చికిత్సపై అవగాహన కల్పించారు. గుండె,కిడ్నీ వ్యాధులను తొలిదశలో గుర్తించి తగిన చికిత్స పొందడం ద్వారా ఆరోగ్య సమస్యలను నియంత్రించవచ్చని వైద్యులు తెలిపారు. పరీక్ష నిర్వహించే "కేతలబ్" ద్వారా మూడు నెలలలో 30 మందికి స్టంట్ లు 80 మందికి యాంజియో గ్రాములు నిర్వహించినట్లు వైద్య నిపుణులు పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మారుమూల మండలం కార్పొరేట్ స్థాయి వైద్యం నిర్వహించడం చాలా అభినందనీయమని మీడియా మిత్రులు పేర్కొన్నారు. తెలంగాణ కు తల మాణికంగా మారిన అశ్విని హాస్పిటల్ ను ఎల్లారెడ్డిపేట మండలంలో వ్యవస్థాపకులు డాక్టర్ జి సత్యనారాయణ స్వామి ప్రారంభించి 46 సంవత్సరాలు గా గా వైద్య సేవలు అందించడం ఇక్కడ ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్లు జర్నలిస్టులు పేర్కొన్నారు. వివిధ రంగాలలో గల స్పెషలిస్ట్ వైద్యుల తో వైద్య సేవలు అందించడం ఇక్కడి ప్రాంత ప్రజల అదృష్టమని మీడియా సోదరులు పేర్కొన్నారు. అదేవిధంగా డయాలసిస్ సెంటర్ ను మీడియా సోదరులు సందర్శించి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు డాక్టర్ నాగర్జున కిడ్నీ సంబంధిత వ్యాధులు ఎలా వస్తాయో? వివరించారు అవి రాకుండా ముందస్తు చర్యలు తీసుకునే విషయంపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ప్రతి మనిషి సాధారణంగా ప్రతిరోజు మూడు నుంచి నాలుగు లీటర్ల నీటిని తీసుకోవాలని వైద్యులు సూచించారు. చర్మ అందం కోసం కాస్మెటిక్ వాడటం వల్ల భవిష్యత్తులో కిడ్నీపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి మనిషి సగటున తీసుకోవలసిన స్థాయిలోనే ఉప్పు తీసుకోవాలని అమితంగా తీసుకోకూడదనీ ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో కిడ్నీలు డయాలసిస్ కి దారి తీసే ప్రమాదం ఉందని ముందస్తు జాగ్రత్తల ద్వారా గుండె మరియు కిడ్నీ వ్యాధులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించడం వ్యాధి నివారణ ఉపాయాలు వైద్యులు పేర్కొన్నారు. గుండె సంబంధిత వ్యాధులపై యాంజియోగ్రామ్, స్టంట్ లు వేసే సమయంలో 12 మంది టీం తో చేస్తున్నామని హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ జి సత్యనారాయణ స్వామి డాక్టర్ జి అభినయ్ లు పేర్కొన్నారు.

# మండలంలో పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం

- సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 08**



మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మంగళవారం కొత్త తండా (పి) గ్రామ పంచాయతీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. రాంపురం గ్రామంలో లబ్ధిదారుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్నారు, తావుర్య తండాలో 25 లక్షలతో మహిళా సమైక్య భవన నిర్మాణం, సీసీ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, ప్రగళ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదినం సందర్భంగా కొత్త తండా గ్రామ పంచాయతీ ప్రజలు ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి , ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల ఆప్యాయతకు ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే ఆత్మీయంగా ముచ్చటించి, గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్,మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్, పలు గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 08**

ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య జన్మదినం సందర్భంగా టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపుకార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి,ఎమ్మెల్యే కోరం కనకయ్య తో కేక్ కట్ చేయించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలుపుతూ కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ,తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రేమాభిమానాలతో శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, అభిమానమే తనకు కొండంత బలమని పేర్కొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య,ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు.

## నేటి నుండి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్ 08:**



నేడు( బుధవారం) నుండి మూడు రోజులపాటు మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడల ఎంపిక పోటీలు జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ఎండపల్లి మండల కేంద్రంలో ప్రారంభం కానున్నట్లు మండల విద్యాధికారి, ఎస్ జి ఎఫ్ చైర్మన్ సముద్రాల హరికృష్ణ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలల లోని విద్యార్థులకు మండల స్థాయి క్రీడల ఎంపిక సెప్టెంబర్ 9వ తేదీన బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్ బాల్, సాఫ్ట్ బాల్ నందు 10 వ తేదీన బాలురకు కబడ్డీ,ఖోఖో వాలీబాల్ ,ఫుట్ బాల్, సాఫ్ట్ బాల్ క్రీడలు నందు 11వ తేదీన బాల బాలికలకు అథ్లెటిక్స్ నందు సెలెక్షన్స్ నిర్వహించబడును. మండల స్థాయిలో సెలెక్ట్ అయిన విద్యార్థులు సెప్టెంబర్ 25 నుండి జరిగే జిల్లాస్థాయి ఈవెంట్లు లలో పాల్గొంటారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులు 14 సంవత్సరాలకు లోబడి (1/1/2013) తర్వాత జన్మించి ఉండాలి. 17 సంవత్సరాలకు లోబడి (1/1/2010) తర్వాత జన్మించి ఉండాలి. దీనికి సంబంధించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పిఈటి, పీడీలు విద్యార్థులను ఈ పోటీలకు ప్రోత్సహించాలని సూచించారు.పూర్తి వివరాలకు 8790750340.. 9492362517 సెల్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### సౌకర్యాల పై ప్రజలతో ముచ్చటించిన కలెక్టర్

**(బుగ్గ కృష్ణమూర్తి శర్మ, ప్రజా తీర్పు ఎల్లారెడ్డిపేట) సెప్టెంబర్ 8**

ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గూడెంలో ఆరు బ్లాక్ లలో మొత్తం 48 ఇండ్లు జీ ప్లస్ విధానంలో ఇందిరమ్మ ఇండ్లు ఉండగా, జిల్లా కలెక్టర్ పరిశీలించి.. మొత్తం ఎన్ని కుటుంబాలు నివాసం ఉన్నాయి?సౌకర్యాలపై ఆరా తీశారు. డీఎంఎఫ్టీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎంపీ ల్యాడ్స్ తో బోర్ వేయగా, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ లచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో శాంభవి ఐ విజన్ సెంటర్ ఉచిత కంటి పరీక్ష శిబిరం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 8**




లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో, శాంభవి ఐ విజన్ సెంటర్ సహకారంతో స్థానిక ప్రజల ప్రయోజనార్థం మంగళవారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి టౌన్ ఎస్ హెచ్ ఓ శ్రీనివాస్ రావు,ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని లయన్ కొంకటి అంజయ్య ఆప్టోమెట్రిస్ట్ నిర్వహించడంతో పాటు, కంటి పరీక్షలను కూడా నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 60 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 7 మందికి కాటరాక్ట్ కంటి శుక్లం శస్త్ర చికిత్స అవసరమని గుర్తించి, తదుపరి చికిత్స మరియు శస్త్ర చికిత్స నిమిత్తం వారిని బెల్లంపల్లి లయన్స్ ఐ హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ సి బిపిఏ అధ్యక్షులు మేరు ప్రభాకర్ కార్యదర్శి ఈగ వెంకటస్వామి ఉపాధ్యక్షులు ఆదర్శ్ వర్ధన్ రాజు,పాల్గొన్నారు. ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరం ద్వారా బెల్లంపల్లి ప్రజలకు అందుబాటులో ఆరోగ్య మరియు కంటి సంరక్షణ సేవలను అందించడం,జరుగుతుందని పేర్కొన్నారు.



## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కించపరిస్తే సహించం!

- తాతా మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం.. బహిరంగ క్షమాపణకు డిమాండ్
- తాండూర్ ఐబీ చౌరస్తాలో రాస్తారోకో

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 8**

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ తాండూర్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఐబీ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన శంకర్ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. స్పీకర్ పదవి గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనన్నారు. తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఎమ్మెల్సీ పదవి నుంచి ఆయనను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్‌రావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సాలిగామ బానయ్యతో పాటు సర్పంచులు, వార్డు సభ్యులు, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

- బిఆర్ఎస్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 8**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వారి ఇళ్ల వద్దకే వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. కానీ ఎలాంటి నోటీసులు లేకుండా, ఎలాంటి కారణాలు స్పష్టంగా చెప్పకుండా బిఆర్ఎస్ నాయకులను వారి ఇళ్ల వద్దే పోలీసులు అదుపులోకి తీసుకోవడం పూర్తిగా అప్రజాస్వామిక చర్య.ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? ప్రజల తరఫున గొంతెత్తితే అక్రమ కేసులు పెడతారా? అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరు. పోలీసులను అడ్డుపెట్టుకుని బిఆర్ఎస్ గొంతును నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజాక్షేత్రంలో మరింత బలంగా సమాధానం చెబుతాం.బెల్లంపల్లి ప్రజల హక్కుల కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుంది. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా మా పోరాటం ఆగదు.ఇది పోలీసు రాజ్యం కాదు... ప్రజాస్వామ్య పాలన కావాలి. అక్రమ అరెస్టులు వెంటనే ఆపాలి.లేకపోతే ఈ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో మా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని,హెచ్చరిస్తున్నాను అని అన్నారు.అరెస్టు చేసిన వారిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ పట్టణ అధ్యక్షులు నూనెటి సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ విజయ్, సుందర్ రావు ఆసది మధు ఈట రాకేష్,సబ్బని అరుణ్, గోలి శివ,చరణ్, గద్దల ధర్మేందర్,రాజులల్ యాదవ్, గోపి ఎలిగేటి శ్రీనివాస్, కేంశెట్టి శ్రీనివాస్, అరుణ్, తదితరులు ఉన్నారు.



## దిష్టిబొమ్మ దహనం

- కాంగ్రెస్ పార్టీ నాయకుల ధర్నా
- బుగ్గ కృష్ణమూర్తి శర్మ

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 8 (ప్రజా తీర్పు)**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం శాసనసభ స్పీకర్ ను దూషించిన ఎంఎల్ సి తాత మధు దిష్టిబొమ్మను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిద రాజేందర్ మాట్లాడుతూ దళితుడైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను ఎమ్మెల్సీ తాతా మధు ఇష్టం వచ్చిన రీతిలో దుర్భాషలాడడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల అహంకారం మితిమీరిపోయిందని అన్నారు.తాతా మందును వెంటనే భర్త రఫ్ చేయాలని, మరోసారి చెడ్డ సభలకు ఎన్నిక కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, నాయకులు షేక్ గౌస్, సద్ది లక్ష్మారెడ్డి, బాపురెడ్డి. గిరిధర్ రెడ్డి. చరణ్ గౌడ్ మధు, శ్రీనివాస్ రెడ్డి, మర్రి శ్రీనివాసరెడ్డి. బండారి బాల్ రెడ్డి, శ్రీనివాస్, తిరుపతి గౌడ్,దేవానందం పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా గుడ్ల గంగాధర్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్ 08:**



ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా గుడ్ల గంగాధర్ ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆరోగ్యశ్రీ ఉద్యోగులు స్థానిక కార్యాలయం లో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని జిల్లా అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సతీష్, ఉపాధ్యక్షులు గా కమలాకర్, రాజేశ్వరి, కోశాధికారిగా రాజశేఖర్, సహాయ కార్యదర్శులు గా ఆంజనేయులు, మోహన్, శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు గా దాసరి మురళి, గౌరవ సలహా దారులుగా కర్నె శ్రీనివాస్, దువ్వాక రాజేష్, పందిరి శ్రీధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అధ్యక్షునిగా ఎన్నుకొన్న నాతోటి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకుందాం

### జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) సెప్టెంబర్ 8**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. ఈ సందర్భంగా వేములవాడలోని మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో వేములవాడ సబ్‌డివిజన్ పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండప నిర్వాహకులు, స్థానిక కౌన్సిలర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...గత ఏడాది నిమజ్జనం సందర్భంగా జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించారని,జిల్లాలో అక్కడక్కడ ఇబ్బందులకు గురి చేసిన వారిపై 8 కేసులు నమోదు చేయడం జరిగిందని,గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు గణేష్ పోర్టల్--2026లో తమ మండపానికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని,ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మండపాలన్నింటినీ జియో ట్యాగింగ్ చేసి , టీజీ-కాప్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తామని తెలిపారు. జియోట్యాగింగ్ ద్వారా సంబంధిత ఎస్‌హెచ్‌ఓలు మండపాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుంటుందన్నారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రూపొందించిన రూట్ మ్యాప్‌ను తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు. గణేష్ ఉత్సవాల్లో మండపాలు, శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని,అనుమతి లేకుండా డీజేలు వినియోగిస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రాత్రి 10 గంటల వరకు రెండు చిన్న స్పీకర్లకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.. అలాగే సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, వాస్తవాలు నిర్ధారించుకోకుండా వాటిని ఫార్వర్డ్ చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉండి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తమని హెచ్చరించారు.. విద్యుత్ శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని,విద్యుత్ షార్ట్ సర్క్యూట్,అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి. అవసరమైన ప్రదేశాల్లో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఫైర్ బాల్స్,నీటి బకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషకర వాతావరణంలో నిర్వహించుకునేలా పటిష్ఠమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నమని,ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే డయల్-112కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈసమావేశంలో డిఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ పుల్కమ్ రాజు , సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్.ఐ లు , మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# దళిత స్పీకర్ పై ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం

- దళిత సమాజాన్ని కించపరచడమేన బీఆర్ఎస్ సంస్కృతీ
- దళిత కాంగ్రెస్ నేత బాణాల శ్రీనివాస్

**నర్సంపేట సెప్టెంబర్ 8 ప్రజా తీర్పు ప్రతినిధి**



నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నేడు మంగళవారం నాడు నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దళిత కాంగ్రెస్ నేత బాణాల శ్రీనివాస్ దళిత కాంగ్రెస్ పార్టీ నాయకుతో కలిసి పత్రిక సమావేశాన్ని నిర్వహించడం జరిగినది.. ఈ సందర్భంగా బాణాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ శాసనసభ నియమాలను ఉల్లంఘిస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రవర్తించిన విధానం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని సిగ్గుచేటని, బీఆర్ఎస్ పార్టీ దళితుల పట్ల వ్యవహరించిన విధానం, అత్యంత హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ భారత రాజ్యాంగ విధానం ప్రకారం రాష్ట్ర అసెంబ్లీ అత్యున్నత పదవిలో ఉన్న దళిత బిడ్డ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన అనుచిత వాక్యాలు ఖండిస్తూ, తక్షణమే ఎమ్మెల్సీ తాత మధు శాసనమండలి సభ్యత్వాన్ని రద్దుచేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని అన్నారు, నిన్న హైదరాబాదులో జరిగిన సంఘటన బీఆర్ఎస్ పార్టీ దళితుల పట్ల వ్యవహరించిన తీరు దళితుల పట్ల వారికున్న ప్రేమ ఎందో బహిర్గతం అయింది, కనీసం పార్లమెంటరీ విధానం గురించి అవగాహన లేని వ్యక్తులు అధికారమే దాహంగా సంపదే ధ్యేయంగా భావించే నాయకులను తయారు చేయడం బీఆర్ఎస్ పార్టీకే చెల్లుతుందన్నారు, కుసంస్కృతితో, అధికార దాహంతో క్రమశిక్షణలను ఉల్లంఘించి రోడ్లపై తిరిగే చిల్లర గాండ్ల లెక్క చిల్లర మాటలు మాట్లాడుతున్నటువంటి బీఆర్ఎస్ నాయకులకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారని, 100 హామీలు 1000 అబద్దాలని అబద్ధపు ప్రచారాలు చేస్తున్న ఓ బీఆర్ఎస్ నాయకుల్లారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు మీ అగ్ర నాయకుడు ఇచ్చినటువంటి దళితుల హామీలు ఏ మేరకు నెరవేర్చారు బహిర్గతపరచాలి, తెలంగాణ వచ్చిన వెంటనే ఈ రాష్ట్రానికి దళితున్నే ముఖ్యమంత్రి చేస్తానన్న మీ నాయకుని మాటలు ఏమయ్యాయి, దళితులకు మూడెకరాలు ఇవ్వలేని దద్దమ్మ మీ కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎటు పోయినాయి, మీ ప్రభుత్వం హయాములో కనీసం దళితులకు ముఖ్యమంత్రి పదవి కాదు కదా మంత్రి పదవి ఇవ్వలేని చవటలు మీరు, ఇప్పుడు ఎప్పుడు ఈ దేశ ప్రజల పట్ల తెలంగాణ ప్రజల సంక్షేమం పట్ల పూర్తి నిబద్ధతతో ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ దళితులకు ఎప్పుడైనా పెద్దపీట వేస్తుంది దానికి నిదర్శనమే తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఈ రాష్ట్రానికి ఒక దళితున్ని ఉపముఖ్యమంత్రి, అసెంబ్లీ స్పీకర్, ప్రభుత్వ విప్ లను, విద్యా సంస్థలకు యూనివర్సిటీలకు దళిత అధికారుల నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది అనే విషయాన్ని వక్రబుద్ధితో కాకుండా స్వబుద్ధితో ఆత్మ విమర్శ చేసుకోవాలని, స్పీకర్ పై లకార భాషలో మాట్లాడిన విధానాన్ని ఖండిస్తూ తక్షణమే మీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రిహరీష్ రావు, దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదాసి రవి, బాణాల ప్రసన్న శ్రీనివాస్, పొన్నాల మనిషా ప్రకాష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మాదారపు చరణ్, నర్సంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, పాత మగ్దుంపురం ఉప సర్పంచ్ అలువాల శ్రీనివాస్, కోనాపూర్ గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, నూనె పద్మ, గద్ద జ్యోతి, గద్ద వెంకటేశ్వర్లు, గొర్రె నవీన్, గద్ద సంజీవ, కొమ్ము వినయ్, మంద విజయ్, మంద రాజేష్, చేరుపెల్లి అభినవ్, తాళ్ల దయానంద్, శ్రీరామ్, అవినేష్, భాస్కర్, రాకేష్, నగేష్, తదితరులు పాల్గొన్నారు..



## పోలాల అమావాస్యకు రెండు రోజుల సెలవు ప్రకటించాలి

- తాండూర్ ఎంఈఓకు నేతకాని సంక్షేమ సంఘం వినతి

**(రాంపెల్లి చంద్రశేఖర్, ప్రజాతీర్పు తాండూర్ మండల రిపోర్టర్) సెప్టెంబర్ 8**

పోలాల అమావాస్య పండుగను పురస్కరించుకుని తాండూర్ మండలంలోని పాఠశాలలకు రెండు రోజుల సెలవు ప్రకటించాలని నేతకాని సంక్షేమ సంఘం మండల కమిటీ కోరింది. ఈ మేరకు మంగళవారం మండల విద్యాశాఖ అధికారి దుర్గం శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అమావాస్య తిథి రెండు రోజుల పాటు కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం పోలాల పండుగ, శుక్రవారం బడగ నిర్వహించుకోవాల్సి ఉంటుందని సంఘం ప్రతినిధులు తెలిపారు. నేతకాని సామాజిక వర్గ ప్రజలకు పోలాల పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా పండుగను నిర్వహించుకునేందుకు వీలుగా గురు, శుక్రవారాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించాలని ఎంఈఓను కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి విజయ్, దుర్గం రామకృష్ణ, దుర్గం శ్రీనివాస్, దుర్గం లక్ష్మీనారాయణ, దుర్గం గంగారాం, జాడి పోషం తదితరులు పాల్గొన్నారు.




## ఎండపల్లిలో రైతు గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమం

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి)సెప్టెంబర్ 08:**

ఎండపల్లి మండలంలో రైతు గుర్తింపు కార్డు (ఫార్మర్ ఐడి ) నమోదు కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. రైతు గుర్తింపు కార్డు నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ రైతు సంక్షేమ పథకాల అమలుతో పాటు పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రయోజనాలు పొందేందుకు, అలాగే ఎరువులను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడానికి రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి అని పేర్కొన్నారు.ఇప్పటివరకు రైతు గుర్తింపు కార్డు నమోదు చేసుకోని రైతులు తమ సమీపంలోని రైతువేదికను సందర్శించి సంబంధిత ఏఈవో లను సంప్రదించి నమోదు చేసుకోవాలని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ రైతు గుర్తింపు కార్డు నమోదును పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.మహేష్,ఏఈవో లు సందీప్, లావణ్య, మౌనిక, రైతులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్

**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూక్య సందీప్, ప్రజాతీర్పు ప్రతినిధి) సెప్టెంబర్ 08**



భద్రాచలం పట్టణంలో గత కొంత కాలంగా వరుసగా మోటార్ సైకిళ్ళ దొంగతనాలు జరుగుతున్నట్లుగా పిర్యాదులు అందగా, అట్టి పిర్యదులపై కేసులు నమోదు చేసి ఈ రోజు అనగా తేది: 08.09.2026 న భద్రాచలం డీఎస్పీ. యం. అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు భద్రాచలం టౌన్ ఎస్ ఐ. బి.రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి భద్రాచలంలోని కూనవరం రోడ్ లో వాహనాల తనిఖీ చేయుచుండగా ఒక మోటార్ సైకిల్ పై వెళుతున్న గుగులోత్ శ్రీను, తండ్రి పేరు: భాను దేవా, గాంది నగర్, సారపాక, అను అతనిని ఆపి అతను నడుపుతున్న మోటార్ సైకిల్ యొక్క డాక్యుమెంట్స్ చూపించమని అడగగా అతను సరైన డాక్యుమెంట్స్ చుపించకపోవడంతో అతనిని పట్టుకొని విచారించగా అతను గత కొంత కాలంగా భద్రాచలం మరియు దుమ్ముగూడెం ప్రాంతాలలో మోటార్ సైకిళ్ళు దొంగతనం చేసిన విషయాన్ని ఒప్పుకొగా అతని వద్ద నుండి నాలుగు మోటార్ సైకిళ్ళను స్వాదిన పరుచుకొని నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. నిందితుడి పై గతంలో కూడా పలు దొంగతనం కేసులు కలవు.

**మోటార్ సైకిల్ దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

మోటార్ సైకిల్ దొంగతనాలను అరికట్టేందుకు పోలీసుల ప్రత్యేక నిఘా మరియు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు అని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి తమ వాహనాల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయవద్దని, పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి, విలైనంత వరకు ప్రజలు తమ ఏరియాలలో సీసీ కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా భద్రాచలం డీ ఎ స్పీ అరుణ్ కుమార్ తెలిపినారు.

## మద్యం మత్తులో భార్యపై కత్తితో దాడి

**భార్యకు తీవ్ర గాయాలు.. 108లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 08**



టేకులపల్లి: మద్యం మత్తులో భార్యాభర్తల మధ్య జరిగిన గొడవలో భర్త సీతారాం భార్య మాలోత్ బాజీ (62)పై కత్తితో దాడి చేసిన ఘటన టేకులపల్లి మండలం బొమ్మనపల్లి మంగ్యాతండాలో సోమవారం రాత్రి చోటుచేసుకుం ది. దాడిలో బాజీ తలకు తీవ్ర గాయమై రక్తస్రావం కావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఈఎంటీ అశోక్, పైలట్ నాగేశ్వరరావు ప్రాథమిక చికిత్స అందించి, బాధితురాలిని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిమిత్తం చేర్పించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## కానుగుల ప్రమీల పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు

**పూలు వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

**నర్సంపేట సెప్టెంబర్ 8 ప్రజా తీర్పు ప్రతినిధి**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం గోపాలపురం గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కానుగుల కుమారస్వామి - రాజు ల మాతృమూర్తి కానుగుల ప్రమీల పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు కడారి సురేష్ యాదవ్ మండల నాయకులు బండారి ప్రకాష్ ముదిరాజ్ లు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, దుగ్గొండి మండల నాయకులు బండారి ప్రకాష్ ముదిరాజ్ లతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు జు. సంజీవ రాణికి ఘన సన్మానం

**కోరుట్ల, సెప్టెంబర్ 8 ప్రజా తీర్పు**

జగిత్యాల జిల్లా ఎకిన్‌పూర్ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీమతి జు. సంజీవ రాణి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జగిత్యాల కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వం నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆమెకు జగిత్యాల జిల్లా కలెక్టర్, జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి (ఇజూ) కే. రాము అవార్డు అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా ూూూ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం, కోరుట్ల ఆధ్వర్యంలో ఇ. సంజీవ రాణిని ఘనంగా సన్మానించారు.విద్యారంగంలో ఆమె అందిస్తున్న సేవలను అభినందిస్తూ పలువురు పద్మశాలి కులబాంధవులు, రిటైర్డ్ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సమెడ్ల శ్రీనివాస్ పద్మశాలి కులబాంధవులు, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొని సంజీవ రాణికి అభినందనలు తెలియజేశారు.



## మాసాయిపేట్ మండల కేంద్రంలో 33 కె.వి కరెంటు లైన్ ను ఇళ్ల దగ్గర వేయొద్దు కాలనీవాసులు డిమాండ్

- ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చిన కాలనీవాసులు ఫీల్డ్ విజిట్ కొచ్చిన డిఈ దశరథ్.
- ఉద్దేశపూర్వకంగానే కరెంటు స్తంభాలను మా సైడ్ మారుస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) సెప్టెంబర్ 8**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ మాసాయిపేట మండల కేంద్రంలో నూతన 33 కెవి లైన్ జాతీయ రహదారి 44 సర్వీస్ రోడ్డు తూప్రాన్ వైపు వెళ్తున్న లైన్లో వేస్తున్నారు ఇది వేయడం వల్ల అక్కడ ఉండే ఇండ్లకు దగ్గరగా కావడంతో ఇక్కడి నుండి వేయవద్దని 10 రోజుల కిందట ప్రజావాణిలో దరఖాస్తు చేశారు అప్పటినుంచి పనులు నిలిచిపోవడంతో స్పందించిన డి ఈ దశరథ్ మంగళవారం మధ్యాహ్నం ఫీల్డ్ విజిట్ కొచ్చి కాలనీవాసులు సమస్యలు తెలుసుకున్నారు. కాలనీవాసులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గాని కేబుల్ లైన్ ద్వారా గాని వేయాలని లేనిపక్షంలో కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని రేపు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యులని ప్రశ్నించారు సానుకూలంగా స్పందించిన ది ఈ రెండు మూడు రోజుల్లో ఖఅశ్రీశ్శీుఎఅఅస్త్ర చర్చించి లైన్ వేయడానికి చూస్తామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేస్తామని డి ఈ తెలిపారు. సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ఆ తరువాత నూతన లేని కోసం ఆలోచించాలని డి ఈ ని కోరారు. డి ఈ వెంబడి సర్పంచ్ కృష్ణారెడ్డి,, కన్స్ట్రక్షన్ ఏ డి,, మాసాయిపేట్ ఏఈ మనోహర్, పిఎసిఎస్ డైరెక్టర్ ఉదనపుర నర్సింలు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యాదగిరి మాదిగ, పాలకవర్గం వార్డ్ మెంబర్స్, నాయకులు, గ్రామస్తులు, కాలనీవాసులు, గ్రామ యువత పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

**నిజాంసాగర్ / సెప్టెంబర్08( ప్రజా తీర్పు):**



బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లి నివాసంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దాడికి బయలుదేరారన్న నేపథ్యంలో, కేసీఆర్‌కు మద్దతుగా వెళ్లేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ నాయకులను మంగళవారం సాయంత్రం నిజాంసాగర్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల దుర్గారెడ్డి, మాజీ సర్పంచ్‌లు రమేష్‌గౌడ్, కమ్మరి కథ అంజయ్య, రాజు, శ్రీకాంత్‌రెడ్డి, విట్టల్‌గౌడ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కాంగ్రెస్ నేతల చర్యలను నిరసిస్తూ కేసీఆర్‌కు మద్దతుగా నిలిచేందుకు బయలుదేరిన తమను అడ్డుకుని అరెస్టు చేయడం అన్యాయమని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

**(నారు కట్ల మధు ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా)**




వేములవాడ, సెప్టెంబర్ 8: ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న ఉద్యోగుల ఐకాస ఆధ్వర్యంలో నిర్వహించనున్న “చలో హైదరాబాద్” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేములవాడ పెన్షనర్ల సంఘం పిలుపునిచ్చింది. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్ల భవనంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పీఆర్సీని వెంటనే ప్రకటించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఐకాస పిలుపు మేరకు ఉద్యోగులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వేములవాడ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు తడగొండ సత్తయ్య, జిల్లా అధ్యక్షులు బోయినపల్లి శ్రీహరి, వేములవాడ ప్రధాన కార్యదర్శి ఆనంద్ చారితో పాటు సత్తయ్య, తిరుపతి, దేవయ్య, అంజయ్య, రవీందర్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య అవగాహన పోస్టర్లను విడుదల చేసిన డిఎంహెచ్వో డాక్టర్ నరేందర్ రాథోడ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 8**



మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ కార్యక్రమంలో భాగంగా 10 నుండి 19 సంవత్సరంల బాల బాలికలకు పీర్ గ్రూప్ పిల్లలకు వైద్య ఆరోగ్య కార్యక్రమాలు అవగాహన కార్యక్రమంలో భాగంగా కరపత్రికలను పోస్టర్లను విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉపకేంద్రములు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో పాఠశాలల్లో బాలబాలికలకు అవగాహన కార్యక్రమాలను చేపట్టినట్లు తెలియజేసినారు ముఖ్యంగా కౌమార ఆరోగ్య సమాచారం కోసం భరోసా కల్పించడం నమ్మకము గోపిక ముఖ్యమైనవి అదేవిధంగా ఈ గ్రూపులోని పిల్లలకు మంచి సలహా తగిన సహాయము మంచి గోప్యత ఉండటం వలన ఆరోగ్య కార్యక్రమాలు అందించడంలో సులభం అవుతుంది లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్య సలహా రుతుస్రావము గర్భని రోధకము ఆర్టిఐ ఎస్టిఐ కౌమార సమస్యలు గాయము మరియు హింస నివారణ సంక్రమించని వ్యాధులపై సలహా ముఖ్యంగా రక్తహీనత మధుమేహము రక్తపోటు మానసిక ఆరోగ్య సలహా కోపము చికాకు చిరాకు కౌమార సమస్యలపై సలహాలు సూచనలు మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారికి ముఖ్యముగా మద్యము బీడీ సిగరెట్టు డ్రగ్స్ గంజాయి మొదలైన వాటి వ్యసనాలకు వదిలించుకోవడానికి సలహా మరియు మద్దతు పోషకార సలహా ఆరోగ్యకరమైన శరీరము మరియు మనసు కోసము సరి అయినవి ఆహార పలవాట్లపై సలహాలు సూచనలు తీసుకొనడం వలన మనము ఈ పీర్ గ్రూపు పిల్లలకు అవగాహన కలిగించాలి అదేవిధంగా కౌమార బాల బాలికలకు మంచి స్పర్శ చెడు స్పర్శ పైన అవగాహన కలిగించాలి ఎవరైనా చెడు స్పర్శ జాతి పెదవుల పైన పిరుదుల పైన తొడల పైన శరీర భాగాలను స్పర్శిస్తే వద్దు అని బిగ్గరగా అరవడం దూరంగా వెళ్లడం నమ్మకమైన వారికి చెప్పడము అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్ 1098కు తెలియజేయడము వ్యసనాలకు దూరంగా ఉండడం ముఖ్యమైనవి మద్యపానము ధూమపానము టీ కాఫీ మాదకద్రవ్యాలు కౌమార బాల బాలికలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాలు వల్లే వచ్చే ప్రమాదాలు ప్రభావాలు తెలియజేయాలి. మేము పిల్లలం అప్పుడే కాము తల్లులం అని నినాదాన్ని ప్రచారం చేయాలి ముఖ్యంగా బాల్య వివాహాల వలన అనారోగ్యము రక్తహీనత అకాల గర్భము నిరక్షరాస్యత ప్రసూతి మరణాలు పేదరికం శిశు మరణాలు సంభవిస్తాయి కావున బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారము 18 సంవత్సరములు లోపు ఆడపిల్లలకు ఇరవై ఒక్క సంవత్సరం లోపు మగ పిల్లలకు పెళ్లి చేయడం చట్టరీత్యా నేరము రెండు సంవత్సరములు పాటు జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా విధించబడును అని తెలియజేయాలి ఈ విధంగా ఈ కార్యక్రమాలన్నీ గ్రూప్ సభ్యులతో పాఠశాలల్లో సెంటర్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉప కేంద్రాలలో అవగాహన చేపట్టాలని కోరినారు జిల్లాలో ఈ కార్యక్రమమును ముమ్మరంగా చేపట్టుతున్నట్టు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిల్,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్,సిహెచ్ ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు,పుట్టా సత్తయ్య,శ్రీనివాస్,ఆర్ఎస్ పద్మ సుమన్,లక్ష్మణస్వామి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లాలో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా మాస్ మీడియా అధికారికి ఆదేశించినారు



## సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల పేర్ల లో వచ్చిన అక్షర తప్పులను సరిదిద్దే ప్రక్రియ

- నోటీసులు అందుకున్న ఓటర్ల పేర్లలోని తప్పులను సరిచేస్తాం
- ఆందోళన పడవలసిన అవసరం లేదు: ఎమ్మార్వో జగదీశ్వర్ ప్రసాద్,

**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూక్య సందీప్, ప్రజాతీర్పు ప్రతినిధి) సెప్టెంబర్ 8:**

స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్ ప్రక్రియలో భాగంగా మంగళవారం నాడు గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా మండల తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్ ఓటర్ల నుండి ధృవీకరణ పత్రాలను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు ఓటర్లకు ఓటర్ లిస్టులో నమోదైన పేర్లలో కొన్ని తప్పులు ఉండడం మూలంగా ఎన్నికల సంఘం నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు దీని కొరకు ఓటర్లు తమ ఓటు గల్లంతవుతుందని భయపడవలసిన అవసరం లేదని అన్నారు అదేవిధంగా ఓటు వచ్చిన వారు తమ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి ఓటు పై ఉన్న అభ్యంతరాలను నిరభ్యంతరంగా తొలగించుకోవచ్చునున్నారు సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ లిస్టులో పేర్లు తప్పు పడ్డ వారు కి ఇంకా ఎన్నికల సంఘం గడువు పెంచిందని సూచించారు ఓటర్లకు ఏదైనా సూచనలు మీ బిఎల్వోలని అడిగి తెలుసుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మధు, తిరుమల రావు, అశోక్, శంకర్ జి పి ఎల్ వో లు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## గంగిపల్లి వాసి రంగు మౌనికకు న్యాయ శాస్త్రంలో డాక్టరేట్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్) సెప్టెంబర్ 08**



కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలశీ గంగిపల్లి గ్రామానికి చెందిన పూసాల శరత్ సతీమణి రంగు మౌనిక న్యాయశాస్త్రంలో పీహెచ్డీ పట్టా సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవంలో భాగంగా గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఆమె ఈ డాక్టరేట్ అందుకున్నారు. 2015లో ఎల్ఎల్బీ పూర్తి చేసిన మౌనిక, 2016లో నల్సార్ విశ్వవిద్యాలయం నుండి ఎల్ఎల్ఎం పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాల సీనియర్ ప్రొఫెసర్ జిబి రెడ్డి పర్యవేక్షణలో "బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఇన్ హైదరాబాద్ సిటీ – ఎ లీగల్ స్టడీ" అనే అంశంపై ఆమె సమర్పించిన పరిశోధనా పత్రానికి విశ్వవిద్యాలయం పీహెచ్డీని ప్రదానం చేసింది. న్యాయశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించడం పట్ల రంగు మౌనికను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజల తో పాటు గంగిపల్లి సర్పంచ్ వాల ప్రదీప్ రావు, మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.



## వీధి వ్యాపారులకు ఎగ్ కార్టులు పంపిణీ చేసిన మేయర్ శ్రీనివాస్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 08**

నగరంలోని వీధి వ్యాపారులను ప్రోత్సహిస్తూ, వారికి మెరుగైన జీవనోపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మెప్మా ఆధ్వర్యంలో ఎగ్ కార్టుల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో మంగళవారం నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించి, ఎగ్ కార్టులను ఆవిష్కరించారు. నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని వీధి వ్యాపారుల్లో గుడ్లతో వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయిస్తున్న వారిని గుర్తించి, ప్రభుత్వం ద్వారా మంజూరైన ఎగ్ కార్టులను అర్హులైన లబ్ధిదారులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎగ్‌తో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఆధునిక ఎగ్ కార్టుల ద్వారా వీధి వ్యాపారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, వారి వ్యాపార కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, వీధి వ్యాపారులు నగర ఆర్థిక వ్యవస్థలో కీలక భాగమని అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా వారికి అవసరమైన సహకారం అందిస్తూ, ఆర్థికంగా స్వయంపోషకులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. వీధి వ్యాపారులకు మెరుగైన వసతులు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నగరపాలక సంస్థ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కమిషనర్, కార్పొరేటర్లు, మెప్మా టీఎంసీలు, సీఓలు, మెప్మా సిబ్బంది, ఎగ్ కార్ట్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, సెప్టెంబర్ 08 ప్రజాతీర్పు**

జమ్మికుంట పట్టణ పరిధిలోని నాయిని చెరువు పరిసరాలను, గణేష్ నిమజ్జన స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, హుజూరాబాద్ ఏసీపీ మాధవి, ఇతర శాఖల అధికారులు మంగళవారం సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... త్వరలో ప్రారంభం కానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిమజ్జనం కోసం నాయినీ చెరువు వద్ద అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు. గతేడాది తరహాలోనే ఈ ఏడాది కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్ మండపాలను నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు, మున్సిపల్ అధికారుల సూచనలు పాటిస్తూ పండుగను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, సీఐ రామకృష్ణ, ఎస్ఐ, ఎమ్మార్వో గడ్డం సుధాకర్, మున్సిపల్ ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, విద్యుత్ శాఖ ఏఈ, కౌన్సిలర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ విశ్వకర్మ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

### ఈనెల 15 నుండి 17 వరకు బ్రహ్మోత్సవాలు

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 08**

కరీంనగర్ పట్టణం కమాన్ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోఈనెల 15 నుండి 17 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. మంగళవారం రోజున ఆలయ కమిటీ సభ్యులు శ్రీమద్ విరాట్ విశ్వకర్మ భగవానుని బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి టెంపుల్ ఆలయ కమిటీ సభ్యులు, విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించడానికి ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 15వ తేదీన ప్రారంభమయ్యే ఈ వేడుకలు సెప్టెంబర్ 17 వరకు వివిధ విశేష పూజలు, హోమాలు , సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నుల పండుగ బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. విశ్వబ్రాహ్మణ బంధువులందరూ ఈ దివ్య మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రిలో డీసీహెచ్ఎస్ ఆకస్మిక తనిఖీ

- సిబ్బంది సమయపాలన, పారిశుధ్యంపై ఆరా.
- పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచన

**జమ్మికుంట సెప్టెంబర్ 08 ప్రజాతీర్పు**



జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రిని కరీంనగర్ డీసీహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది సమయపాలన, పారిశుధ్య నిర్వహణతో పాటు వివిధ వైద్య ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, నర్సింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది విధుల్లో సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఆస్పత్రి పరిసరాలు, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా సేవలందించాలని తెలిపారు. ఈ తనిఖీలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన తప్పనిసరి

### ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కర చారి

**నర్సంపేట సెప్టెంబర్ 8 ప్రజా తీర్పు ప్రతినిధి**




వరంగల్ జిల్లాచెన్నారావు పేట 16 చింతల గ్రామ పంచాయతీ ఆవరణంలో ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన మరియు సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధు సేర్ప్ సి.సి. మాణిక్యం, గ్రామ పంచాయతీ సర్పంచ్ విక్రమ్, సెక్రటరీ స్వరాజ్యం, ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కర చారి, సైబర్ క్రైమ్ రిసోర్స్ పర్సన్ రమేష్ హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సైబర్ క్రైమ్ రిసోర్స్ పర్సన్ మాట్లాడుతు ప్రతి ఒక్కరు ఈ రోజుల్లో చాలా జాగ్రత్తగ, అప్రమత్తంగా ఉండాలి. యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారి మొత్తంలో డబ్బులు నష్టపోతున్నారు. సైబర్ నేరగాళ్లు మోసపూరితమైన ఆప్ లు ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించి క్రమ క్రమగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కజేస్తున్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ లు లాంటివి కూడా ఎక్కువయ్యాయి. తమ కుటుంబ సభ్యులలొ ఒకరు ఆపదలో ఉన్నారని లేదా నేరం చేసి మాకు దొరికిపోయాడు కాబట్టి వెంటనే ఎక్కువమొత్తంలో మాకు డబ్బులు పంపిస్తేనే వదిలేస్తమని బయబ్రాంతులకు గురిచేస్తూనారు అలాంటి సమయంలో బాధితులు కంగారు పడకుండా వెంటనే దగ్గరలో ఉన్న ఆ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి తమని తాము కాపాడుకోవచ్చు, రకరకాల ఆప్ లలో గేమ్స్ ఆడి డబ్బులు పోయిన విషాదంలో అనంతరం బయంతో, అవమానంతో ఎవరికి చెప్పుకోలేక ఎదురైన సమస్యను పరిష్కరించుకోలేక ఆత్మహత్య చేసుకొని తమ నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. కాబట్టి ప్రతిఒక్కరు అన్ని విషయాల్లో జాగ్రత్తగ ఉండాలి. సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గోల్డెన్ అవర్ ని. గుర్తుపెట్టుకోవాలీ మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో దానినీ దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. అనంతరం వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతు అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి.,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్, సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు రాంజీ, రవి, కేష్య, నరసింహ, నంద, సి ల.ఎ.బి. వెంకటేష్, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, మంజుల మరియు సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, కళాకారులు రాజేందర్, కుమారస్వామి, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, యువకులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు



## స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు: మల్కాజిగిరిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం

**(వినోద్, ప్రజా తీర్పు ?మల్కాజిగిరి ప్రతినిధి): సెప్టెంబర్ 08:**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేశారు. ?మల్కాజిగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న వ్యక్తిపై బాధ్యతారాహిత్యంగా వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయమని మండిపడ్డారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ?ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి.కె. శ్రీనివాస్, జి.ఎన్.వి. సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, బాబు సత్యనారాయణ, సంతోష్, రాందాస్ ముదిరాజ్, రామచందర్, వివిధ డివిజన్ల అధ్యక్షులు సత్యమూర్తి, వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, పిట్టల నాగరాజు, మంద భాస్కర్ పాల్గొన్నారు. ?అలాగే యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్, నాయకులు పుష్పలత, సయ్యద్ మబ్బు, ఫరూక్, సురేష్ సింగ్, కన్నె మల్ల నాగరాజు, ధరణి కుమార్, చెన్న రెడ్డి, అరుణ్, బ్రహ్మయ్య, రామకృష్ణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.



## బోడుప్పల్‌లో ఉద్రిక్తత.. కెసిఆర్,తాతా మధు దిష్టిబొమ్మల దహనం

**మేడిపల్లి, సెప్టెంబర్ 8: ( ప్రజాతీర్పు )**

బోడుప్పల్ :తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో వివాదానికి దారితీసిన నేపథ్యంలో, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్‌లో కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర నిరసనకు దిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ అజయ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు బీఆర్ఎస్ కార్యాలయం వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశం ఉన్నందున పోలీసులు వెంటనే రంగంలోకి దిగి వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, స్పీకర్ వంటి రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని మండిపడ్డారు. తాతా మధు, నవీన్ రెడ్డి వంటి వారిని ఎమ్మెల్సీ పదవుల నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, మాజీ సీఎం కేసీఆర్ దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోగుల నర్సింహారెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వం స్పందించాలి.. ఫీజు బకాయిలు చెల్లించాలి

### రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల బంద్

**కోరుట్ల సెప్టెంబర్ 08 (ప్రజాతీర్పు)**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల పిలుపు మేరకు నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల బంద్ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. కళాశాలల నిర్వహణ, సిబ్బంది వేతనాలు, ఇతర ఖర్చుల విషయంలో ఆర్థిక భారం పెరుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పందించి, గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వీలైనంత త్వరగా విడుదల చేయాలని కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వాన్ని కోరారు. బకాయిల విడుదలకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



## డీసీసీ మైనార్టీ చైర్మన్‌కు రహీంపురా యువత ఘన సన్మానం

**కోరుట్ల సెప్టెంబర్ 08 (ప్రజాతీర్పు)**

డీసీసీ మైనార్టీ చైర్మన్‌ను రహీంపురా యువత సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యువత సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఏ. సుమేర్, అబ్దుల్ అమీర్, మహ్మద్ సమీర్, మహ్మద్ కైఫ్, మహ్మద్ ఆరిఫ్, మహ్మద్ గుఫ్రాన్, మహ్మద్ షాహిద్, మహ్మద్ ఉమర్, మహ్మద్ అమన్, మహ్మద్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# మార్క్సిస్టు ముద్దు బిడ్డ టివిఆర్ చంద్రం

- కడవరకు సిద్ధాంత ఆచరణ మార్క్సిస్ట్ లకే సాధ్యం
- మన్యం మాణిక్యాలు మార్క్సిస్టు అమరవీరులు
- టివిఆర్ చంద్రం పుస్తకావిష్కరణ సభను విజయవంతం చేయాలి
- సిపిఐ ఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూక్య సందీప్, ప్రజాతీర్పు ప్రతినిధి) సెప్టెంబర్ 08**



భద్రాచలం కడవరకు సిద్ధాంత, ఆచరణ కేవలం మార్క్సిస్టు లకే సాధ్యమని.. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరాయంగా పోరాటాలు నిర్వహించిన మార్క్సిస్టు ముద్దుబిడ్డ టివిఆర్ చంద్రం అని సిపిఐఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 10న భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లోజరగనున్న టీవీ ఆర్ చంద్రం పుస్తక ఆవిష్కరణ సభ విజయవంతం చేయాలని ఆయన కోరారు. మారుమూల గ్రామమైన కూనవరంలో జన్మించిన టివిఆర్ చంద్రం వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత అధ్యక్షుడిగా జాతీయస్థాయిలో ఉద్యమాలకు నాయకత్వం వహించారు. భద్రాచలం నియోజకవర్గం లో కూనవరం కేంద్రంగా సిపిఐఎం శాఖలకు టివిఆర్ చంద్రం శ్రీకారం చుట్టారని మచ్చా గుర్తు చేశారు. 1931 లో జన్మించిన టివిఆర్ చంద్రం కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితుడై పని చేసి సిపిఐ ఎం రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగారని అన్నారు. 2006 సెప్టెంబర్ 7న వయోభారంతో టివిఆర్ చంద్రం మృతి చెందినప్పటికీ ఈ ప్రాంత ప్రజల గుండెల్లో మార్క్సిస్టు పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చంద్రం సజీవంగానే ఉన్నారని అన్నారు. టీవీఆర్ చంద్రం మరణించి 20 ఏళ్లు గడుస్తున్న నియోజవర్గ వ్యాప్తంగా నేటికీ టీవీ చంద్రం వర్ధంతి సభలు నిర్వహిస్తున్నామని అన్నారు. అమరవీరులు తమ జీవితాలను ప్రాణాలను త్యాగం చేసి నిర్మించిన పార్టీని కాపాడుకోవటమే పార్టీ కార్యకర్తలపై ఉన్న ప్రధాన కర్తవ్యం అని మచ్చ వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. రాజకీయంగా వస్తున్న ఒడిదుడుకులను ఎదుర్కొని భద్రాచలం నియోజకవర్గం లో సిపిఐఎం పూర్వ వైభవం సంతరించుకుంటుందని జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలకు మార్క్సిస్ట్ పార్టీ ఎర్రజెండా నే అండ ధైర్యమని మచ్చ స్పష్టం చేశారు

**మన్యం మాణిక్యాలు మార్క్సిస్ట్ అమరవీరులు....**

ఆదివాసి గిరిజన పేద బడుగు బలహీన వర్గా ప్రజల కోసం తమ జీవితాలను త్యాగాలు చేసి తమ ప్రాణాలను తునప్రాయంగా విడిచిన మార్క్సిస్టు పార్టీ అమరవీరులు, మన్యం మాణిక్యాలు అని మచ్చ స్పష్టం చేశారు. ప్రజా పోరాటాలను చూసి ఓర్వలేని నరహంతకు నక్సలైట్లు బండారు చందర్రావు, బత్తుల భీష్మారావు, శ్యామల వెంకట్ రెడ్డి, మడివి మూకయ్య, పులిరామయ్య, మడకం పంతులు వంటి నేతలను అత్యంత కిరాతకంగా హత్య చేశారని అన్నారు. టీవీ ఆర్ చంద్రం, ఎలమంచి సీతారామయ్య, బివిఎస్ రామయ్య వంటి నాయకులు ఎన్నో దాడులను నిర్బంధాలను ఎదిరించి పనిచేశారని, ప్రజాప్రతినిధులుగా కుంజా బుజ్జి సున్నం రాజయ్యలు నిస్వార్థ సేవలు అందించి కడవరకు మార్క్సిస్టు జెండాను వీడకుండా మన్యం మాణిక్యాలుగా నిలిచారని అన్నారు. దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాద సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటమే అమరవీరులకు మనమిచ్చే నిజమైన నివాళిని మచ్చ స్పష్టం చేశారు. అమరవీరుల స్ఫూర్తితో ఆదివాసి బడుగు బలహీన వర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరాయంగా పార్టీ శ్రేణులు ఉద్యమాలను నిర్వహించాలని మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

**ఈ నెల 10న టీవీఆర్ చంద్రం పుస్తకావిష్కరణ సభ**

టీవీఆర్ చంద్రం జీవిత చరిత్ర ఆధారంగా పుస్తకావిష్కరణ సభ ఈనెల 10వ తారీకు పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో జరగందని ఆ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో హాజరు కావాలని మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణ సభకు సిపిఐఎం రాష్ట్ర , జిల్లా నాయకులు హాజరవుతున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజల కోసం పనిచేసిన అమరవీరుల చరిత్రలను తెలుసుకునే పుస్తకావిష్కరణ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మచ్చ కోరారు.




## వేములవాడ రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

- గ్రామాల్లో నెలకున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: రూరల్ సర్పంచులు

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) సెప్టెంబర్ 8**

వేములవాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసం, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే లక్ష్యంగా సాగిన ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ అభివృద్ధి పనుల ప్రగతితో పాటు నిధుల వినియోగంపై అధికారులు సుదీర్ఘంగా సమీక్షించారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి, చివరి లబ్ధిదారుడి వరకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశంపై ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చించారు. వానాకాలం తీవ్రత దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడటంతో పాటు పారిశుధ్య నిర్వహణను పక్కాగా చేపట్టి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగిన జాగ్రత్తలు వహించాలని నిర్ణయించారు. నిరంతర విద్యుత్ సరఫరా, ఉపాధి హామీ పనుల ప్రగతిపై శాఖల వారీగా పూర్తి వివరాలను అధికారులు సభకు వివరించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి హాజరైన సర్పంచులు తమ పరిధిలోని డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి కొరత మరియు రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచులు లేవనెత్తిన ప్రతి సమస్యపై ఎంపీడీవో మరియు సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మండలంలో సాగుతున్న ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలని, ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల రూపురేఖలు మార్చాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం, తహసీల్దార్ అబూబకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజంలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## తండావాసుల చెంతకే కార్పొరేట్ వైద్యం

**లక్ష్మీదేవిపల్లి (ప్రజా తీర్పు), సెప్టెంబర్ 8 :**

అనారోగ్యంతో బాధపడుతున్న పేద, గిరిజన కుటుంబాలకు అండగా నిలిచేందుకు రేగళ్లపాడు తండా (పెద్ద తండా) గ్రామపంచాయతీ సర్పంచ్ లావుడ్య పూర్ణచందులాల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వైద్యులనే తండాకు రప్పించి సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. జంగాల రాజేశ్వరరావు 'సేవ్ యువర్ లివర్' ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఖమ్మం సాయిరామ్ ఆసుపత్రి సహకారంతో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం కొనసాగింది. వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు, తదుపరి చికిత్సకు సంబంధించిన సూచనలు అందించారు. ఎముకలు, కీళ్ల సమస్యలు, సాధారణ అనారోగ్య సమస్యలు, కంటి, జీర్ణకోశ, మధుమేహం, చర్మ సంబంధిత సమస్యలకు వైద్య సేవలు అందించారు. మొత్తం 109 మంది వైద్య సేవలు పొందారు. వీరిలో 42 మంది ఎముకలు, కీళ్ల సమస్యలకు, 34 మంది సాధారణ వైద్యానికి, 12 మంది కంటి సమస్యలకు, 9 మంది జీర్ణకోశ సమస్యలకు, 7 మంది మధుమేహానికి, ఇద్దరు చర్మ సమస్యలకు, ఒకరు శస్త్రచికిత్సకు సంబంధించిన సమస్యతో వైద్యులను సంప్రదించారు. సాయిరామ్ ఆసుపత్రి తరఫున డా. సునీల్ కుమార్ జంగాల, డా. స్వాతి జంగాల సహకారం అందించగా, డా. జాన్మియా, డా. తబస్సుమ్ వైద్య సేవలు అందించారు. 'సేవ్ యువర్ లివర్' ఫౌండేషన్ డైరెక్టర్ సామ్యూల్ గెడ్డంతో పాటు నర్సులు, ఔషధ నిపుణులు, ప్రయోగశాల సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు. సైట్ సేవర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా. కండె దేవేందర్, ఆయన బృందం కంటి పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్ అవసరమైన ఏడుగురిని ఖమ్మంలోని డా. అగర్వాల్ కంటి ఆసుపత్రికి తరలించారు. శిబిరానికి వచ్చిన వారికి భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు. తండాలోనే వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పేదలు, వృద్ధులు, మహిళలు వైద్యులను సులభంగా సంప్రదించే అవకాశం లభించింది. వైద్యం కోసం పట్టణాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తప్పాయని స్థానికులు తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం సర్పంచ్ పూర్ణచందులాల్ సేవా దృక్పథానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు.

# కౌశిక్ రెడ్డి రాజీనామాకు సిద్ధమా..?

- హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డి రాజకీయ జీవితానికి పాడే కట్టే రోజు ముందుంది..
- స్పీకర్ పై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు.
- మహిళలంటే గౌరవమున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ..
- దళితులంటే బీఆర్ఎస్,కౌశిక్ రెడ్డి కి చిన్న చూపు..
- 50 కోట్లు కాదు ఒక్కరూపాయి కూడా దళిత బంధు అకౌంట్ లో కెళ్ళి నిధులు వెనక్కి పోలేదు..
- కౌశిక్ రెడ్డికి సవాల్ విసిరిన ప్రణవ్.స్వీకరణకు సిద్ధమా?

**జమ్మికుంట సెప్టెంబర్ 08 ప్రజాతీర్పు**



అసెంబ్లీ అంటే దేవాలయమని అలాంటి దేవాలయం ముందు బిఆర్ఎస్ నాయకులు చేసిన ప్రవర్తన సిగ్గుచేటని,దళితులంటే బీఆర్ఎస్ పార్టీకి,కౌశిక్ రెడ్డికి ప్రేమ లేదని,ఎన్నికల ముందు వారి ఓట్ల కోసం కపటప్రేమ చూపెడుతూ వారి సంక్షేమాన్ని అడ్డుకున్న వ్యక్తి కౌశిక్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ దళిత స్పీకర్ పై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో తాతా మధు వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేసి,ఆయన దిష్టి బొమ్మ దగ్ధంచేశారు..స్పీకర్ పై చేసిన వ్యాఖ్యల్లో బిఆర్ఎస్ నాయకులు సీనియర్లు అని చెప్పుకునే నాయకులు,మంత్రులుగా చేసిన వారు ఈ చర్యను ఏ విధంగా సమర్థించుకుంటారో వారి విజ్ఞతకు వదిలేస్తున్నామని అన్నారు. మహిళల పట్ల గౌరవం కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పోల్చుకునే స్థాయి కౌశిక్ రెడ్డిది కాదని,ఇప్పటికే ఆయన ప్రవర్తన చూసి హుజురాబాద్ ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**దళిత బంధు ఆపి, వారి కళ్ళల్లో కన్నీళ్ళు నింపిన వ్యక్తి కౌశిక్ రెడ్డి..**

దళిత బంధు పథకం లబ్ధిదారులకు అందకుండా అడ్డుకున్న వ్యక్తి కౌశిక్ రెడ్డి అని,రెండేళ్లు ఎమ్మెల్సీగా ఉండి,వారికి నిధులు ఇవ్వకుండా ఎన్నికల్లో తమకు ఓటు వేస్తేనే పథకం అందుతుందని ఓట్ల కోసం వారిని వాడుకున్నారని,దళిత బంధు పథకం ఆపి దళితుల కళ్ళల్లో కన్నీళ్ళు నింపిన వ్యక్తి కౌశిక్ రెడ్డి అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి నిధులు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,జిల్లా ఇంచార్జి మంత్రులను కోరితే మా కోరిక మేరకు నిధుల విడుదలకు ఫ్రీజింగ్ ఎత్తి వేశామని మిగతావి కూడా పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేస్తామని దళితులకు భరోసా కల్పించారు. సోషల్ మీడియాలో రీల్స్ కోసం మాత్రమే చూస్తాడు తప్ప నిజంగా ప్రజల బాగోగుల మీద చిత్త శుద్ధి లేదని అన్నారు. లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందవద్దని దళిత బంధు నిధులు వారి అకౌంట్ లేనే ఉన్నాయని,కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణల్లో నిజం లేదని అన్నారు.

**మహిళలంటే గౌరవమున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ..**

కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానాన్ని కల్పించామని,ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళ చుట్టే తమ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని స్పీకర్ ను తిట్టినా వెంటనే ఘటనకు సంబంధించి విచారణకు ఆదేశించారని,దళిత స్పీకర్ పై వ్యక్తిగత దూషణకు సంబంధించి బిఆర్ఎస్ ఎలాంటి చర్యలు లేవని ఇదేనా బిఆర్ఎస్ సంస్కారం అని ప్రశ్నించారు. మంత్రి వర్గంలో మంత్రి పదవులు ఇవ్వకుండా వారు ఉంటే ప్రభుత్వం ఏర్పడగానే వారికి మంత్రి పదవులు ఇచ్చి గౌరవించామని అన్నారు.

**1000 రోజుల్లో ప్రతి గడపకు సంక్షేమాన్ని అందజేశాం..**

గడిచిన 1000 రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి గడపకు సంక్షేమాన్ని అందజేశామని,ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఉచిత బస్ అందజేశమనీ,సన్నబియ్యం,నియోజవర్గంలో 18 వేల నూతన రేషన్ కార్డులు,23 వేల నెంబర్ ఆడిషన్స్ రేషన్ కార్డులు అందజేశామని,ఇందిరమ్మ ఇళ్లతో నియోజకవర్గంలో 3500 ఇళ్లు ఇచ్చామని,31,158 వేల రైతులకు 243 కోట్లతో 2 లక్షల లోపు రుణమాఫీ చేశామని అన్నారు.రైతు భరోసా ద్వారా 73 వేల రైతులకు 71 కోట్ల నిధులు హుజురాబాద్,రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్లు అందజేశామని అన్నారు. అనేక సంక్షేమ పథాలకు ప్రజలు చెరవేషామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దళిత స్పీకర్ ను అవమానపరచిన తాత మధును భర్తరఫ్ చేయాలి

## పెగడపల్లి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) సెప్టెంబర్ 08**



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిన్నటి రోజున తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో టిఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనలో అక్కడ ఉన్నటువంటి పోలీసు బలగాలు నల్లటి దుస్తుల మీద మీరు రాసుకున్న రాతలతోని అసెంబ్లీలోకి ప్రవేశం లేదని తెలియజేయగా అక్కడ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పోలీసులపైనే దురుసుగా ప్రవర్తిస్తూ పోలీసు అధికారులను తోసి వేయడం జరిగింది అక్కడున్నటువంటి మహిళ పోలీసుల ముందు బాధ్యత గల శాసనసభ్యుల పదవిలో ఉండి ఒంటిపై ఉన్న టీ షర్టులను విప్పి పరుష పదజాలం వాడుకుంటూ మహిళా పోలీసులను అవమానించడం జరిగింది మరియు వారి అధినాయకుడు కేసిఆర్ ఇచ్చిన సూచనలతోని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు మొదటి నుంచి దళిత వ్యతిరేకులు కాబట్టి వారికి ఉన్నటువంటి ఆదేశాల ప్రకారం గౌరవప్రదమైన స్థానంలో ఉన్నటువంటి అసెంబ్లీ స్పీకర్ ని తాత మధు అను ఎమ్మెల్సీ మీకు మమ్మల్ని ఆపే అధికారం ఆ స్పీకర్ లంజకొడుకు ఇచ్చాడా అంటూ తిట్టడం జరిగింది ఇట్టి సంఘటన యావత్ దళిత సమాజాన్ని అవమానిస్తూ కించపరచడం జరిగింది దానికి నిరసనగా పెగడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేసి పెగడపెల్లి పోలీస్ స్టేషన్ లో తాత మధుపై పిర్యాదు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కడారి తిరుపతి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్,సర్పంచు లు ఓరుగల అరుణ శ్రీనివాస్,బండారి మణెమ్మ శ్రీనివాస్,సంధి రాజమణి మల్లారెడ్డి,రమేష్ నాయక్, మ్యాకల అంజమ్మ మల్లయ్య,మ్యాక శ్రీవాణి సుధాకర్ రెడ్డి,కాశవేణి కుమార్, ఉప సర్పంచ్ లు శ్యామ్ సుందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,చెట్ల కిషన్,చాట్ల విజయభాస్కర్, లింగంపెల్లి మహేష్, బాలుసానీ శ్రీనివాస్ గౌడ్,మన్నే గంగరాజాం,శ్రీరాం అంజయ్య,అజ్మీరా అంజి నాయక్,మాజీ సర్పంచులు,ఇస్లావత్ రవి నాయక్,కొత్త శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి లు ఎలగొండ కృష్ణహరి, మందపెల్లి అంజయ్య,ఎస్సి సెల్ అధ్యక్షులు దీకొండ మహేందర్,నాయకులు చాట్ల ప్రశాంత్,వడ్లూరి ప్రవీణ్,తడగొండ రాజు,ములే రాంరెడ్డి,తడగొండ కుమార్, తడగొండ తిరుపతి,జితేందర్ గౌడ్, తడగొండ లక్ష్మణ్,కొత్తూరి విష్ణు,ఆత్మకూరి అశోక్,బాలే శేఖర్,తోట విష్ణు,సుంకే దుర్గా ప్రసాద్, ముదుగంటి పవన్ రెడ్డి,సంతోష్ రెడ్డి, లింగంపెల్లి సత్తయ్య, దావుల మహేష్ మేడపట్ల రాజయ్య,మల్యాలఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## 104 గ్రాముల గంజాయి స్వాధీనం.. ఇద్దరు యువకులు అరెస్ట్ చేసిన ఆత్మకూరు పోలీస్

- వివరాలను సర్కిల్ కార్యాలయం నందు వెల్లడించిన సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్..

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 8**

ఆత్మకూరు (ఎస్) పోలీస్ స్టేషన్ పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో గంజాయి తో ఉన్న ఇద్దరు యువకులు అదే గ్రామానికి చెందిన 23 సంవత్సరాల అల్లిపురి అఖిల్, 22 సంవత్సరాల మట్టపల్లి గంగరాజు లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు 104 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆత్మకూరు (ఎస్) పోలీసులు తనిఖీలు నిర్వహించి గంజాయితో పట్టుబడిన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఎన్ డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, అనంతరం కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు తరలించారు. ఈ సందర్భంగా సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో అరెస్ట్ వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు (ఎస్) ఎస్సై ఐలయ్య మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. డ్రగ్స్కు యువత దూరంగా ఉండాలి. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయని సీఐ రాజశేఖర్ అన్నారు. యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా, వాటికి పూర్తిగా దూరంగా ఉండి చదువు, ఉద్యోగం, క్రీడలు వంటి సానుకూల మార్గాల్లో ముందుకు సాగుతూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ విక్రయాలు, వినియోగంపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తుందని, మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాజశేఖర్ హెచ్చరించారు.



## ప్రజా సమస్యల పరిస్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు వినతిపత్రం

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట)సెప్టెంబర్ 8**

ఎన్నికల తర్వాత రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 100 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల్లో చేసినటువంటి వాగ్దానాలు హామీలు 6 గ్యారంటీలు చెప్పినప్పటికీ ఇప్పటి వరకు సమస్యలు పరిష్కారం కాలేదని మండలం తోపాటు గ్రామాల్లో అద్వానంగా మారిన రహదారులను డ్రైనేజీలను తాగునీరు సాగునీరును విద్యుత్ మరియు ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలతో పాటు 6 గ్యారంటీలను కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గ్రామీణ ప్రజా సమస్యలు తీర్చే అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలనీ అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి వినతిపత్రం అందించారు ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టిపర్తి అంజయ్య, మాజీ ఎంపిటీసి గొట్టిపర్తి పర్శరాములు, సంజీవ్, ముత్తరెడ్డి, రాజిరెడ్డి, సత్తయ్య,పోచమల్లు, మల్లయ్య, వెంకటేష్,సత్యం,మహేష్ పాలుగోన్నారు.

## ఈ నెల 12న జాతీయ మెగా లోక్ అదాలత్ వినియోగించుకోండి

**( గుండేటి రాజు ప్రజాతీర్పుజగిత్యాల స్టాఫ్ రిపోరర్ ) సెప్టెంబర్ 8**



జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జగిత్యాల వారి ఆధ్వర్యంలో జిల్లా లోని అన్ని కోర్టులలో తేదీ 12.09. 2026 నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది. ఈ జాతీ య లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కుటుంబ తగాదాలకు సంబందించిన కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మోటార్ వెహికల్ చట్టం కు సంబం దించిన కేసులు, బ్యాంకు కేసులు మరియు చిట్ ఫండ్ కేసులను ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరిం చబడును. కావున కక్షి దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని, తేదీ 12.09.2026 నాడు జాతీయ లోక్ అదాలత్ లో మీ యొక్క కేసులను పరిష్కరిం చుకోగలరని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ మట్ట సరిత తెలిపారు.

# న్యూఢిల్లీ వేదికగా ఘనంగా 60వ అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం

- జాతీయ స్థాయిలో మెరిసిన తెలంగాణ ప్రగతి!

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ జిల్లా, ప్రతినిధి) సెప్టెంబర్ 08 :-**



కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని పాఠశాల విద్య మరియు అక్షరాస్యతా విభాగం ఆధ్వర్యంలో 60వ అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ వేడుకలు న్యూఢిల్లీలోని డా. బి.ఆర్. అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో మంగళవారం అట్టహాసంగా జరిగాయి. “ప్రజలు, గ్రహం మరియు శ్రేయస్సు కోసం అక్షరాస్యత” అనే ప్రత్యేక ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ఈ వేడుకలకు త్రిపుర ముఖ్యమంత్రి ప్రొఫెసర్ (డా.) మాణిక్ సాహా అధ్యక్షత వహించగా, కేంద్ర విద్యా మరియు నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి, విద్యా శాఖ కార్యదర్శి టి.కె. అనిల్ కుమార్, అదనపు కార్యదర్శి అర్చనా శర్మ అవస్థి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శతశాతం అక్షరాస్యత సాధించిన మిజోరం, గోవా, త్రిపుర, సిక్కిం, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు అక్షరాస్యత ప్రాముఖ్యతను వివరించారు. ఇదే వేదికపై ‘ఉల్లాస్ - నవ భారత్ సాక్షరతా కార్యక్రమం’ ప్రత్యేక చిత్రాన్ని, ప్రసారాల కోసం ‘ఉల్లాస్ డిటిహెచ్ ఛానల్’ను కేంద్ర మంత్రులు ఆవిష్కరించారు.

### తెలంగాణకు అరుదైన గౌరవం -- కాశిపేట్ మండలానికి జాతీయ గుర్తింపు

?పూర్తి అక్షరాస్యత సాధన దిశగా సాగుతున్న తెలంగాణ రాష్ట్రానికి ఈ వేడుకల్లో అరుదైన జాతీయ గుర్తింపు లభించింది. మంచిర్యాల జిల్లాలోని కాశిపేట్ మండలం 100% అక్షరాస్యతను సాధించి జాతీయ స్థాయిలో సత్తా చాటింది. ఢిల్లీ వేదికగా సత్కారం: కాశిపేట్ మండలానికి చెందిన అభ్యాసకులు జ్యోతి, భూమమ్మ, హరిలాల్లతో పాటు వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన వాలంటీర్లు రాజేశ్వరి, కవిత, రజిత మరియు డి.ఆర్.పి బండ శాంభవిలు ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక సత్కారాన్ని అందుకని రాష్ట్ర ప్రతిష్టను పెంచారు. మండలాన్ని వంద శాతం అక్షరాస్యత కలిగిన ప్రాంతంగా మార్చడంలో కీలక పాత్ర పోషించిన అధికారులు పురుషోత్తం నాయక్ (డిప్యూటీ డైరెక్టర్), అనిత (రంగా రెడ్డి జిల్లా డిప్యూటీ డైరెక్టర్), మొహమ్మద్ నుమాన్ (రాష్ట్ర వయోజన విద్యా సంచాలకులు, డిడిజి), శైలజ (స్టేట్ కో-ఆర్డినేటర్) ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు అందుకున్నారు.

### రేపే ‘ఉల్లాస్ మేళా’ -- ఆకట్టుకోనున్న తెలంగాణ స్టాల్

సెప్టెంబర్ 9న నిర్వహించనున్న ‘ఉల్లాస్ మేళా’లో తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక స్టాల్ను ఏర్పాటు చేయనుంది. కాశిపేట్ మండలంలో శతశాతం అక్షరాస్యత సాధించడానికి అమలు చేసిన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను, కళాజాత ప్రదర్శనలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా రాష్ట్ర విజయగాథను దేశవ్యాప్త ప్రతినిధులకు చాటిచెప్పనున్నారు.



## హైదరాబాద్లో పీడీఐ టెక్నాలజీస్ సీటీఓ రఘు బొంగుల పర్యటన

### ఏఐ వ్యూహం వెల్లడి....

**శేరిలింగంపల్లి, సెప్టెంబరు 8 (ప్రజా తీర్పు)**

మాదాపూర్ : నాలుగు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా రిటైల్, పెట్రోలియం రంగాలకు టెక్నాలజీ పరిష్కారాలు అందిస్తున్న పీడీఐ టెక్నాలజీస్లి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ రఘు బొంగుల సెప్టెంబర్ 7 నుంచి 9 వరకు మాదాపూర్, జూబ్లీ ఎన్క్లేవ్లోని లిఎస్వీజీ బిల్డింగ్లిలో ఉన్న హైదరాబాద్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భారత ఇంజినీరింగ్, ప్రొడక్ట్ బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, ఏఐ ఆధారిత పరివర్తన వ్యూహాన్ని వెల్లడించారు. ఉత్పాదకత పెంపు, వేగవంతమైన అభివృద్ధి, ఉత్పత్తుల నాణ్యత, కస్టమర్ కేంద్రిత సేవలపై దృష్టి పెట్టాలని, ఏఐ, నూతన సాంకేతికతలను ప్రొడక్ట్ డెవలప్మెంట్లో సమగ్రంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు కార్యాలయాల్లో కలిపి దాదాపు 600 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, భారత్ పీడీఐకి ముఖ్యమైన ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగిందని వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇంజినీరింగ్, హైదరాబాద్ సెంటర్ హెడ్ రవి మొచర్ల తెలిపారు. భారత బృందాలను మరింత విస్తరించి, గ్లోబల్ ఉత్పత్తుల్లో భాగస్వామ్యం పెంచుతామని ఆయన పేర్కొన్నారు.



## పద్మశాలి సంఘం వెంగాళాయి పేట.. అధ్యక్షుడిగా గూడూరి రాజారామ్..

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) సెప్టెంబర్ 08**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం లోని వెంగలయ పేట గ్రామంలో గ్రామ శాఖ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా.. గూడూరి రాజారామ్ ఉపాధ్యక్షుడిగా.. గూడూరి నర్సయ్య..ప్రధాన కార్యదర్శిగా.. గూడూరి నర్సయ్య.. తండ్రి., రామయ్య..కార్యదర్శిగా అడిగోప్పుల.. మహేష్..కోశాధికారిగా కొక్కుల రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మండల పద్మశాలి సేవా సంఘం నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి, కుల బాంధవుల సంక్షేమానికి నూతన కమిటీ నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గాజుల గంగ మల్లేశం, ఉపాధ్యక్షులు గాలి పెల్లి సత్తయ్య,ప్రధాన కార్యదర్శి.. అందె వెంకటేశం కోశాధికారి భోగ గోపికృష్ణ, పద్మశాలి కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

- 16 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు
- ముగ్గురు ఉపాధి సిబ్బందిపై చర్యలకు ఆదేశంలి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) సెప్టెంబర్ 8**



విబి-జి రాంజి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని రోజువారీ కూలీలకు నిరంతరం పని కల్పించాలని, ప్రతి కూలీకి రోజుకు కనీసం రూ. 300 ఉపాధి వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, ఎంపీఓలు, విబి జి రాంజీ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబంది,అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### కూలీల సంఖ్యను పెంచాలి.. రోజుకు రూ. 300 దక్కాలి

గ్రామీణ ప్రాంతాల్లో లేబర్ మొబిలైజేషన్ (కూలీల సంఖ్య) ను తక్షణమే పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) పథకం కింద మంజూరైన ఇందిరమ్మ మరుగుదొడ్ల నిర్మాణాలు, వాటికి సంబంధించిన పేమెంట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వీటితో పాటు డ్రైన్ ఎండ్ సోక్ పిట్లు, వీఓ/ఎస్ హెచ్ జీ కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఎక్కడా జాప్యం జరగకూడదని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### 16 మంది కార్యదర్శులకు షోకాజ్.. ముగ్గురు సిబ్బందిపై చర్యలు

విధుల పట్ల నిర్లక్ష్యం వహించి, పనుల్లో అలసత్వాన్ని ప్రదర్శించిన 16 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిఆర్డిఓ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే విబి జి రాంజీ సిబ్బందిలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఒక ఏపీఓ , ఒక కంప్యూటర్ ఆపరేటర్ మరియు ఒక ఈసీలపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ్య జెడ్పి సీఈఓ డి శిరీష డిపిఓ యాదగిరి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020